సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
గురువారం | 15 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 112
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ షష్ఠి సా.4.15, అశ్విని మ.3.21 వర్జ్యం ఉ.11.34 నుంచి మ.1.05 తిరిగి రా. 2.01 నుంచి 3.35 వరకుత
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.21 నుంచి 11.07 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

## భారతీయ సంస్కృతి, యునైటెట్ అరబ్‌ల
# మేలుకలయిక



- స్వామినారాయణ్ ఆలయం
- ప్రారంభ వేడుకలలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ చేసిన ప్రధాని మోడీ
- భారతీయ శిల్పకళా సౌందర్యం.. హిందూ ధర్మంతో ఉట్టిపడుతున్న ఆలయం
- ఇది పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ ఆలయం
- త్వరలో దుబాయ్‌లో సీబీఎస్‌ఈ కార్యాలయం ప్రారంభిస్తామని ప్రధాని మోడీ హామీ
- 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యమని ప్రకటన

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మించిన అతిపెద్ద హిందూ దేవాలయం ప్రధాని మోడీ విశిష్ట అతిథిగా పాల్గొని, దేవతావిగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబుదాబీలో భారతీయ సంస్కృావతి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ) గుర్తింపుల ప్రత్యేక సమ్మేళనంతో. ఈ దేవాలయం అబుదాబీలోని రెండవ పెద్ద హిందూ దేవాలయం.గా నిలచిపోతుందని అన్నారు.

2 లో

## ఢిల్లీల్లో కొనసాగుతున్న
# ఉత్కంఠ

- దేశ రాజధానిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నం
- భద్రతా బలగాలు అప్రమత్తం
- రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు

దేశ రాజధాని శివార్లలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు చేపట్టిన దిల్లీ చలో నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం తరువాత ఆందోళనల్లో పాల్గొనేందుకు మరింత మంది రైతులు రానున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.



2 లో
6 లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

- నష్టపోయిన టెక్, ఐటీ సూచీలు
- 268 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 97 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4 శాతానికిపైగా లాభపడ్డ ఎస్బీఐ షేర్ విలువ

## రాజ్యసభకు సోనియా



- రాజస్థాన్ నుంచి నామినేషన్
- రాయబరేలి లోక్‌సభ పోటీ నుంచి తప్పుకుని పెద్దల సభకు

వివరాలు-6లో

## చేనేతలకు చేయూతనిస్తా

- చేనేతల వస్త్రాలను ప్రమోట్ చేస్తా
- చంద్రబాబు సీఎం అయితేనే చేనేతలకు సంక్షేమం
- రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో చేనేత మహిళలు విజ్ఞతతో ఆలోచించాలి



2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## పదేళ్లు ముఖ్యమంత్రిని నేనే

- నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దని... మీ సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ
- సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఎంతగా సంతోషించానో... నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు అంతే ఆనందం ఉందన్న సీఎం
- ఉద్యోగాలు పొందిన వారి కళ్లలో ఆనందం చూస్తేనే తనకు నిద్రపడుతుందన్న రేవంత్ రెడ్డి



3 లో

పదేళ్లు ఈ ముఖ్యమంత్రి బాధ్యతల్లోనే ఉండి ప్రజల కోసం ఇరవై నాలుగు గంటలు పని చేస్తానని... మీరు ఆశీర్వదిస్తేనే మరో పదేళ్ళు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## బీజేపీ శాసన సభా పక్ష నేతగా
# ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్పీగా ప్రకటించిన కిషన్ రెడ్డి
- ఉపనేతలుగా పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి
- శాసన మండలి పక్షనేతగా ఏవీఎన్ రెడ్డి నియామకం

బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆయన పేరును ప్రకటించారు. బీజేఎల్పీ ఉపనేతలుగా పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణా రెడ్డిలను, శాసన మండలి పక్షనేతగా ఏవీఎన్ రెడ్డిలను నియమించారు.



6 లో

## అసెంబ్లీలో మాటల
# తూటాలు

- కొనసాగిన వాకౌట్ల పర్వం
- అసెంబ్లీలో అధికార పక్షం వర్సెస్ విపక్షం
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ సభ్యులు
- మంత్రి మాటలపై నిలదీసిన బిఆర్ఎస్ సభ్యులు
- బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు,నిరసనలు




## అంతా ఇంతే!




ఆరు గ్యారంటీలతో పాటు ఈ గ్యారంటీని సీనియర్లు ఇచ్చారేమో

## హోదాపై ఏనాడైనా
# కేంద్రాన్ని అడిగారా?

- యాత్ర-2లో జగన్ నటిస్తే ఆ సినిమా హిట్టయ్యేదేమో!
- ఉమ్మడి విజయనగరం జిల్లాలో శంఖారావం యాత్ర
- సాలూరు నియోజకవర్గంలో సభ
- జగన్‌కు సినిమా పిచ్చి ఎక్కువైంది
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



2 లో

## ప్రజా చైతన్యానికి
# అక్షరమే ఆయుధం



2 లో

- నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకావిష్కరణ
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు

ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధంగా నిలవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను వ్యాసాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ సీనియర్ జర్నలిస్ట్ నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకాన్ని బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు.

## రాజ్యసభ అభ్యర్థుల
# ఖరారు

- రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లకు ఛాన్స్
- కాంగ్రెస్ అనూహ్య ఎంపిక
- నేడే నామినేషన్ల దాఖలు



3 లో

కాంగ్రెస్ తరవున తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ పేర్లను ఖరారు చేసింది.



# వైవీ సుబ్బారెడ్డి నోట సీఎం జగన్ మాట : అచ్చెన్నాయుడు

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నోట సీఎం జగన్ మాట వచ్చిందని.. బినామీ ఆస్తులు కాపాడుకోవడానికే మళ్లీ హైదరాబాద్ పాట పాడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. హైదరాబాద్‌లోని బినామీ ఆస్తుల కోసమే కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. గతంలో అమరావతి నిర్మాణానికి కనీసం 30 వేల ఎకరాలుండాలని, ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని జగన్ చెప్పినట్లు అచ్చెన్న గుర్తు చేశారు. అమరావతిని పూర్తి చేస్తామని ప్రజలను నమ్మించిన జగన్.. అధికారంలోకి రాగానే రాజధానిని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని మండిపడ్డారు. జగన్.. మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. ఈ మూడు ప్రాంతాల్లో బినామీ ఆస్తులు పోగేసుకున్నారు. హైదరాబాద్ పేరుతో నాలుగో ముక్క తెరపైకి తీసుకొచ్చారు. కేవలం బినామీ ఆస్తులను కాపాడుకోవడం కోసమే ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. జగన్ రెడ్డి అరాచకం స్థాయి రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే అర్థమవుతుంది. 60 రోజుల తర్వాత తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అమరావతిని పూర్తి చేస్తాం.. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి చూపిస్తాం. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలువుతాం అని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## భారతీయ సంస్కృతి, యునైటెడ్ అరబ్‌ల

# మేలుకలయిక



**• స్వామినారాయణ్ ఆలయం • ప్రారంభ వేడుకలలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ చేసిన ప్రధాని మోడీ • భారతీయ శిల్పకళా సౌందర్యం.. హిందూ ధర్మంతో ఉట్టిపడుతున్న ఆలయం • ఇది పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ ఆలయం • త్వరలో దుబాయ్‌లో సీబీఎస్ఈ కార్యాలయం ప్రారంభిస్తామని ప్రధాని మోడీ హామీ • 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యమని ప్రకటన**

అబుదాబి.... యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మించిన అతిపెద్ద హిందూ దేవాలయం ప్రధాని మోడీ విశిష్ట అతిథిగా పాల్గొని, దేవతావిగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబుదాబీలో భారతీయ సంస్కృతి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ) గుర్తింపుల ప్రత్యేక సమ్మేళనంతో . ఈ దేవాలయం అబుదాబీలోని రెండవ పెద్ద హిందూ దేవాలయం.గా నిలచిపోతుందని అన్నారు. ఈ ఆలయంలోకి మార్చి 1 నుంచి ప్రజలను దర్శనానికి అనుమతిస్తారని వివరించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నిర్మించిన మొట్టమొదటి హిందూ దేవాలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించగా. 2018లో ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఆలయానికి పునాదిరాయి వేసిన విషయం విదితమే యూఏఈలో 27




ఎకరాల సువిశాల స్థలంలో నిర్మించిన స్వామినారాయణ్ ఆలయంలో భారతీయ శిల్పకళాసౌందర్యం.. హిందూ ధర్మం ఉట్టిపడుతుంది. ఇది పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ ఆలయం. ఈ ఆలయం ఎత్తు 32.92 మీటర్లు, పొడవు 79.86 మీటర్లు, వెడల్పు 54.86 మీటర్లు. ఈ ఆలయానికి ఏడు గోపురాలున్నాయి. యూఏఈలోని ఏడు ఎమిరేట్స్‌కు ఈ గోపురాలు ప్రతీకగా బోచసన్వాసి శ్రీఅక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ వివరించింది.దాదాపు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయం మధ్యప్రాచ్యం, యూఏఈ లోని హిందూ జనాభాకు అతి ముఖ్యమైనది. . 2015లో యూఏఈ రాజు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, అబు మ్రీఖా దేవాలయం కోసం 13.5 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. 2019లో మరో 13.5 ఎకరాల భూమిని విరాళం ఇవ్వగా.. ఆలయ నిర్మాణం ఘనంగా ప్రారంభమైంది. ఇది అబుదాబిలోని మొట్టమొదటి రాజస్థాన్ నుంచి తెప్పించిన పాలరాతి తో నిర్మించిన హిందూ దేవాలయం. కావటం విశేషం. నిన్న యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరిగిన అహ్లాన్ మోదీ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారని అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ఈ రోజు ప్రతి భారతీయుడి లక్ష్యమని ప్రధాని మోదీ చెప్పారు. అబుదాబిలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారని అన్నారు. యూఏఈలో అత్యుత్తమ విద్యను అందించాలనే నిబద్ధతను వెల్లడించారు. దుబాయ్‌లో త్వరలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ రోజు అబుదాబిలో మీరు కొత్త చరిత్ర సృష్టించారు. యూఏఈ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చిన మీరు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందినవారు. కానీ ప్రతి ఒక్కరి హృదయం కనెక్ట్ చేయబడింది. ఈ చారిత్రాత్మక స్టేడియంలో ప్రతి హృదయ స్పందన, ప్రతి శ్వాస, ప్రతి స్వరం చెబుతుంది.. భారత్-యూఏఈ మధ్య స్నేహం చిరకాలం ఉంటుంది అని మోదీ పేర్కొన్నారు. యూఏఈ విజయాలు ప్రపంచం అనుకరించడానికి ఒక నమునాగా పనిచేస్తాయని అన్నారు. భారత్, యూఏఈ భాషలలో కూడా చాలా సామీప్యత ఉందని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ఈ ప్రతి భారతీయుడి లక్ష్యమని ప్రధాని మోదీ చెప్పారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం ఏది? మన భారతదేశం.. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఏకోసిస్టమ్ కలిగి ఉన్న దేశం ఏది? మన భారతదేశం... తొలి ప్రయత్నంలోనే అంగారక గ్రహాన్ని చేరుకున్న దేశం ఏది? మన భారతదేశం.. అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ఇప్పటికే అబుదాబి చేరుకున్న ఆయనకు యూఏఈ గార్డ్స్ గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం ఇరువురు పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు.

## ప్రజా చైతన్యానికి అక్షరమే ఆయుధం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధంగా నిలవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను వ్యాసాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ సీనియర్ జర్నలిస్ట్ నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకాన్ని బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మీడియాపై ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలు, జర్నలిస్టులపై అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకం ప్రజలను ఆలోచింపచేసేలా ఉందన్నారు. వైసీపీ నేతల అరాచాకలు, అక్రమాలను వెలుగులోకి తెస్తూ ప్రసాద్ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు అండగా ఆసరా పథకం



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకం కింద రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి చెక్కులను పంపిణి చేశారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని అక్క చెల్లెమ్మలకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మంగళగిరి పాత బస్టాండులోని అరవింద్ హైస్కూల్ పక్కన గ్రౌండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేశారు. నాలువ విడత కార్యక్రంలో బాగంగా కార్పొరేషన్ పరిధిలోని 3,511 గ్రూపులకు రూ. 33.12 కోట్ల చెక్కులను పంపిణి చేశారు.మొత్తం నాలుగు విడతలుగా రూ.132 కోట్లను కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు పంపిణీ చేశారు. దీని ద్వారా 3500లకు పైగా గ్రూపులకు ఈ పథకం ఆసరాగా నిలచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరుగుడు హనుమంతరావు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త గండి చిరంజీవి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కమిషనర్ నిర్మల్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హోదాపై ఏనాడైనా

# కేంద్రాన్ని అడిగారా?



**• యాత్ర-2లో జగన్ నటిస్తే ఆ సినిమా హిట్టయ్యేదేమో! • ఉమ్మడి విజయనగరం జిల్లాలో శంఖారావం యాత్ర • సాలూరు నియోజకవర్గంలో సభ • జగన్‌కు సినిమా పిచ్చి ఎక్కువైంది • టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**

పార్వతీపురం మన్యం జిల్లా సూర్య ప్రతినిధి : ఎన్నికల ముందు 25 ఎంపీలు గెలిస్తే ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన వైసీపీ ఆ దిశగా కృషి చేసిందా? అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రశ్నించారు. మన్యం జిల్లాలో జరిగిన శంఖారావం సభలో లోకేశ్ మాట్లాడారు. వైసీపీకి 22 మంది లోక్‌సభ, 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నప్పటికీ, ప్రత్యేక హోదాపై ఏనాడైనా కేంద్రాన్ని అడిగారా?అని నిలదీశారు. వైసీపీ నాయకులు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని, అసలు ఆ పార్టీలోనే సామాజిక అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఎన్నికల వేళ సీఎం జగన్ ఇప్పటివరకు 63 మంది ఎమ్మెల్యేలు, 16 మంది ఎంపీలను బదిలీ చేశారన్నారు. వారిలో 90 శాతం మంది బీసీ, ఎస్సీ నాయకులే ఉన్నారని లోకేశ్ ఆరోపించారు.

***జగన్ కు సినిమా పిచ్చి ఎక్కువైంది***

ఉమ్మడి విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యాత్ర-2లో జగన్ నటిస్తే ఆ సినిమా కాస్త హిట్టయ్యేదేమో! అని వ్యంగ్యం ప్రదర్శించారు. ఈ మధ్య జగన్ కు సినిమా పిచ్చి ఎక్కువైందని, కానీ ఆ వంకర నవ్వుతో సినిమాల్లో చేయలేడని విమర్శించారు. అయితే తన రేంజి పెంచుకోవడానికి వ్యూహం, యాత్ర-2 సినిమాలు తీశారని లోకేశ్ వెల్లడించారు. మొన్న వచ్చింది యాత్ర-2. అట్టర్ ఫ్లాప్ కన్నా దారుణమైన ఫ్లాప్ అయింది. సొంత పార్టీ వాళ్లే ఇంత దరిద్రగొట్టు సినిమాకు మేం వెళ్లం అంటున్నారు. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో నిర్మాత నష్టపోయాడు. జగన్ వద్దకు వెళితే నేనెందుకుం సాయం చేయాలన్నాడు. దాంతో ఆ నిర్మాత అంతిమయాత్ర సినిమా తీస్తానని హెచ్చరించడంతో జగన్ భయపడిపోయి హార్సిలీ హిల్స్ వద్ద రెండెకరాల ప్రభుత్వ భూమిని నిర్మాత పేరున రాయించేశాడు. జగన్ ను నేను అడుగుతున్నా. సినిమా తీసింది మీపై అయినప్పుడు నిర్మాతకు మీ సొంత ఇల్లు రాసిస్తే సరిపోయేది కదా. ఇడుపులపాయలోని వందలాది ఎకరాల్లో రెండెకరాలు ఆ నిర్మాత పేరు మీద రాయొచ్చు కదా అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

***ఆ మూడు కుటుంబాలకు జగన్ లైసెన్స్ ఇచ్చేశాడు***

జగన్ మూడు కుటుంబాలకు లైసెన్స్ ఇచ్చేశాడు. ఒకటి బొత్స కుటుంబం, రెండోది వైవీ సుబ్బారెడ్డి కుటుంబం, మూడోది విజయసాయిరెడ్డి కుటుంబం. ఈ మూడు కుటుంబాలు ఉత్తరాంధ్రను సర్వనాశనం చేస్తున్నాయి. ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించినా, పేదల భూమి కనిపించినా కొట్టేస్తారు. ఈ మూడు కుటుంబాలకు చెందిన వారు చెరువులను కూడా కబ్జా చేస్తారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే ఆ ఉక్కు ఫ్యాక్టరీని కొనుగోలు చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖకు ఉక్కు పరిశ్రమను తీసుకువస్తే ఈ జగన్ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఎవరూ అధైర్యపడవద్దు. మరో రెండు నెలలు ఓపిక పట్టండి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను కొనుగోలు చేస్తుంది. ఈ మేరకు ఉత్తరాంధ్ర ప్రజలకు హామీ ఇస్తున్నా. విజయనగరం జిల్లాకు అనేక హామీలు ఇచ్చిన జగన్ ఒక్కటీ నిలబెట్టుకోలేదు. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేస్తానన్నాడు..చేయలేదు. రామతీర్థం ప్రాజెక్టు పూర్తిచేస్తానన్నాడు... చేయలేదు. గోస్తనీ-చంపావతి నదులను అనుసంధానం చేస్తానన్నాడు...చేశాడా. లేదు. రామభద్రపురం-పెద్దగడ్డ ప్రాజెక్టు పూర్తి చేస్తానన్నాడు. చేయలేదు. పాలేరు నదిపై డ్యామ్ ఏర్పాటు చేస్తానని మాటిచ్చి మాట తప్పాడు ఈ సైకో జగన్ అన్నారు.

***విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది టీడీపీనే***

విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ. ఎక్కడ చూసినా నాడు టీడీపీ హయాంలో వేసిన రోడ్లు, బ్రిడ్జిలు, పక్కా గృహాలు కనిపిస్తాయి. 2014లో సాలూరులో టీడీపీ గెలవకపోయినా నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశాం. ఈ ప్రాంతాన్ని జాతీయ రహదారులకు అనుసంధానం చేశాం.

***రాజన్నదొర...ఇంకు లేని పెన్ను లాంటోడు!***

రాజన్నదొరను ఇక్కడి ప్రజలు నాలుగుసార్లు గెలిపించారు. ఆయన ఇవాళ డిప్యూటీ సీఎంగా కూడా ఉన్నారు.

ఒక ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గం అంటే ఎలా ఉండాలి...? చిటికేస్తే పనులు అయిపోవాలి! కానీ రాజన్నదొర ఇంకు లేని పెన్ను లాంటోడు. ఆయన పెన్ను అని నేను ఒప్పుకుంటా. కానీ ఇంకు చిన్న శ్రీను దగ్గర ఉంటుంది. ఆయన ఇంకు పోస్తేనే ఈయన పెన్ను రాస్తుంది. సాలూరు నియోజకవర్గం పరిస్థితి ఇలా ఉంటుంది. రాజన్నదొర ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నా ఇక్కడి ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నిస్తున్నారని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## మే 13 నుంచి ఈఏపీ సెట్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాబోయే విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ సహా ఇతర కోర్సులు అభ్యసించేందుకు ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఏపీ ఈఏపీసెట్ ను మే 13 నుంచి 19వరకు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఈసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ సహా మరో ఎనిమిది ప్రవేశ పరీక్షలకు తేదీలను ఖరారు చేసింది.

***2024- 25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షల తేదీలు నిర్వహించే యూనివర్సిటీల వివరాలివే***

ఏపీ ఈఏపీసెట్ - మే 13 నుంచి 19 వరకు - జేఎన్టీయూ కాకినాడ.
ఈసెట్ - మే 8 - జేఎన్టీయూ, అనంతపురం.
ఐసెట్ - మే 6- శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం
పీజీఈసెట్ - మే 29 నుంచి 31 వరకు - శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి
ఎడ్‌సెట్ - జూన్ 8 - ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం
లాసెట్ - జూన్ 9 - ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు. పీఈసెట్ - తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ
పీజీసెట్ - జూన్ 3 నుంచి 7 వరకు - ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖ ఏడీసెట్ (ఆర్ట్ అండ్‌డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ బి ఎఫ్ ఏ/బి డిజైన్) - జూన్ 13 - డా. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ, కడప.

## వైసీపీలో భారీగా చేరికలు




తణుకు సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ పాల్న మెచ్చి టీడీపీ, జనసేన నుంచి భారీ సంఖ్యంలో కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరుతు న్నారని రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగ్దారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. తణుకు నియోజ్కవర్గం, ఇర్గవం మండలం రేలంగి గ్రామంలో బుధ్వారం మంత్రి సమక్షంలో జనసేన, టీడీపీలకు చెందిన 100 మంది కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేర్గా, వీరిని మంత్రి కారుమూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద్ర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆకర్షితులవుతున్నారని, వారు వైసీపీ పార్టీలో చేరుతున్నార్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘనవిజయానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలువునిచ్చారు. చదువుల రాష్ట్రంగా మార్చేసిన ఘనుడు సీఎం జగన్మోహన్ రెడ్డి, గత ప్రభుత్వంలో 16వ స్థానంలో ఉన్న విద్య్ను ఈ ప్రభుత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చిన ఘనత సీఎంకే ద్క్కుతుంద్నారు. ఈ సీఎం విద్య్, వైద్యం, ఆరోగ్యానిక పెద్ద పీట వేసార్నారు. నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలో పాఠశాలలను విప్లవాత్మ్క మార్పులు తీసుకువ్చ్చార్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఉండాలని మంచి సంకల్పంతో చదువులకు పెద్దపీట వేశార్నారు. గత ప్రభుత్వ పాలకులు వాళ్ల కులస్తులకే సంక్షేమాన్ని అందించగా ఈ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల అందరికీ సంక్షేమం అందాలని చెప్పిన దేశంలోనే గొప్ప వ్యక్తి సీఎం జ్గ్న అని అన్నారు. మనస్సులో ఎటువంటి కల్మషం లేకుండా ప్రతీ పేదవాడు సంతోషంగా జీవించాలన్న తపనతో సీఎం స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డీబీటీ రూపంలో లబ్దిదారుల ఖాతాలో నేరుగా నగదు జమ చేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందాయన్నారు.

## చేనేతలకు చేయూతనిస్తా



ధర్మవరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ధర్మవరం చేనేతలు తమ చేతులతో చేసే వస్త్రాలను ప్రమోట్ చేసి చేనేతలకు చేయూతనందిస్తానని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థాయికి ధర్మవరం పట్టు వస్త్రాలు వెళ్లడం ఏపీకి గర్వకారణమని భువనేశ్వరి అన్నారు. అదే విధంగా శిల్పకళావైభవ పట్టుచీర ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కి ఎక్కడం ధర్మవరం చేనేతల గొప్పతనానికి నిదర్శనమని అభినందించారు. ధర్మవరం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా రాఘవేంద్రస్వామి కళ్యాణమండపంలో నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేనేత మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చేనేతలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమం ప్రారంభంలో చేనేత మహిళలు చేనేత పరిశ్రమలో వాడే పరికరాలు, ముడి పదార్థాలను భువనేశ్వరికి చూపించారు. వాటిద్వారా వస్త్రాలను ఎలా తయారు చేస్తారో భువనేశ్వరికి వివరించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ధర్మవరం చేనేత చీరలకు 125 సంవత్సరాల చరిత్ర ఉంది. ధర్మవరంలో తయారుచేసే రక్షాబంధన్ చీర గురించి నాకు తెలుసు. సంపంగి చీర, పుష్పవల్లి, రంగవల్లి పట్టు చీరల గురించి నాకు తెలుసు. ధర్మవరం గొప్పదనం గురించి తెలియజేయడానికి పద్మవర్షిణి పట్టుచీర ఒక్కటి చాలు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి మొదటినుండి కృషి చేస్తున్న పార్టీ టీడీపీ. సగం ధరకే చేనేత వస్త్రాలు తెచ్చి చేనేత రంగానికి ఊతమిచ్చిన ఘనత నా తండ్రి నందమూరి తారకరామారావుకే దక్కుతుంది. చంద్రబాబు పాలనలో చేనేతలకు గుర్తింపుకార్డులు ఇచ్చి రూ.50వేలు వరకు సబ్సిడీలు అందించి ఆదుకున్నారు. నూలుమీద సబ్సిడీని 10శాతం నుండి 40శాతానికి పెంచిన వ్యక్తి చంద్రబాబు. చేనేతలకు పనులు లేని సమయంలో భృతి ఇచ్చి ఆదుకున్న వ్యక్తి చంద్రబాబు. 50ఏళ్లు నిండిన చేనేతలకు ప్రతినెల పెన్షన్ ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే చేనేతలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారు. గతంలో చేనేతలకు చంద్రబాబు అందించిన పథకాలను పునరుద్ధరిస్తారు.

## రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు తోడ్పాటు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్నిరకాలుగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలను అందిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ స్పష్టం చేశారు. సుమారు 4వేల 178 కోట్ల రూ.లతో ఏర్పాటు చేస్తున్నబిర్లా గ్రూప్,రిలయెన్స్ ఎనర్జీ, హెల్లా ఇన్‌ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్, ఏపీఐఐసీ,ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ లకు సంబంధించిన మొత్తం 8 ప్రాజెక్టులను బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాల యం నుండి ఆయన వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే ఎపి ఎంఎస్ఎంఇ ఒన్ పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్ సైట్ ను కూడా మంత్రి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలను అందిస్తుందని పునరుద్ఘాటించారు.గత మూడేళ్ళుగా దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఎపి మొదటి స్థానంలో నిలించిందని అన్నారు. దేశవ్యాప్తంగా 11 పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేస్తుండగా ఎపి పరిధిలో విశాఖపట్నం -చెన్నై,చెన్నై- బెంగుళూరు, బెంగుళూరు-హైదరాబాదు పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటవుతున్నాయని మంత్రి అమర్నాధ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరాన్ని కలిగి ఉందని తీర ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమని పేర్కొంటూ ఈప్రభుత్వం వచ్చాక సుమారు 20 వేల కోట్ల రూ.లతో నాలుగు ప్రధాన పోర్టులను నిర్మిస్తుండగా రామాయపట్నం పోర్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాధ్ చెప్పారు. అంతేగాక 10 ఫిషింగ్ హార్బర్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈప్రభుత్వం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఎంఎస్ఎంఇల ప్రోత్సాహకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని స్పష్టం చేశారు.దీనిలో భాగంగానే గత నాలుగేళ్ళ కాలంలో 2లక్షల 50 ఎంఎస్ఎంఇ యూనిట్లను రాష్ట్రంలో నెలకొల్పడం జరిగిందని అన్నారు.



## పార్టీల అజెండాగా కాళేశ్వరం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న రగడ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం విషయంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ వేదికగా చేసిన ఆరోపణలు, మేడిగడ్డకు వెళ్లి మరీ మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి కెసిఆర్ అవినీతిని ఎండగట్టిన తీరు బాగానే ఉన్నప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సిబిఐ దర్యాప్తును ఎందుకు కోరడం లేదన్నది ఇప్పుడు చర్చకు కారణంగా మారింది.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గతంలో కోర్టులో ఒక పిటీషనర్ దాఖలు చేసిన కేసులో విచారణ జరిపిన క్రమంలో సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. పిటిషనర్ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేసినా దర్యాప్తు చేయడం లేదని కోర్టును ఆశ్రయించడంతో కోర్టు సిబిఐ అధికారులను వివరణ కోరింది. దీంతో సిబిఐ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే, తమకు కావలసిన వనరులను సమకూరిస్తే తమకు దర్యాప్తు చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని సిబిఐ పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణ కోరడం లేదు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరొక పక్క కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సిబిఐ దర్యాప్తు చేయడానికి సిద్ధంగా ఉందని బిజెపి నేతలు పదే పదే చెబుతున్నారు. రేవంత్ రెడ్డి కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టు అవి నీతిని దర్యాప్తు చేసేందుకు సీబీఐకు అప్పగించడం లేదని ఆరోపిస్తున్నారు. కెసిఆర్ కు ఒకరకంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహకారం అందిస్తు న్నారని, లోక్సభ ఎన్నికల నేపథ్యం లోనే ఈ రకంగా వ్యవహరిస్తున్నారని బిజెపి నేతలు పదేపదే ఆరోపిస్తు న్నారు. నాటి నుండి కేసీఆర్‌ను, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తూర్పా రబడుతున్న రేవంత్ రెడ్డి తాము సిట్టింగ్ జడ్జితో విచా రణ జరిపించాలని కోరితే కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించలేదని, రిటైర్డ్ జడ్జితో దర్యాప్తు కి ఓకే చెప్పిందని పేర్కొన్నారు.

# పదేళ్లు నేనే సీఎంగా ఉంటాను

**● నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దని మీ సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ● సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఎంతగా సంతోషించానో ● నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు అంతే ఆనందం ఉందన్న సీఎం ● ఉద్యోగాలు పొందిన వారి కళ్లలో ఆనందం రేవంత్ రెడ్డి ● కంచర గాడిదను ఇంటికి పంపించి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నామని ● ఓ అటెండర్ అన్నారని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పదేళ్లు ఈ ముఖ్యమంత్రి బాధ్యతల్లోనే ఉండి ప్రజల కోసం ఇరవై నాలుగు గంటలు పని చేస్తానని... మీరు ఆశీర్వదిస్తేనే మరో పదేళ్ళు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో హోంశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దని మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన యువత ఉద్యోగాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ఎంతగా సంతోషించానో ఇప్పుడు అంతే ఆనందం వేస్తోందన్నారు. ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి యువతను గట్టెక్కిస్తామన్నారు. తెలంగాణ వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారని కానీ ఉద్యోగాలను భర్తీ చేయాలని గత ప్రభుత్వానికి పదేళ్ల పాటు ఆలోచన రాలేదని ఆరోపించారు. ఇప్పుడు తాము వచ్చాక అధికారులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి ఆటంకాలు తొలగించినట్లు తెలిపారు. నియామక పత్రాలను ఇంటికి పంపించవచ్చు కదా? అని హరీశ్ రావు ప్రశ్నిస్తున్నారని... కానీ ఉద్యోగాలు పొందిన వారి కళ్లలో ఆనందం చూస్తేనే తనకు నిద్రపడుతుందని అందుకే ఇక్కడ ఇస్తున్నట్లు తెలిపారు. మీరంతా మాకు తమ్ముళ్లు కాబట్టి మీ ఆనందాన్ని మేం పంచుకుంటామన్నారు. కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు పదవులు, ఉద్యోగాలు ఇస్తే మేం మాత్రం అందరికీ ఇస్తామన్నారు. కేసీఆర్ శాసన సభకు రమ్మంటే రాలేదని కానీ నల్గొండ వెళ్లి బీరాలు పలికారని విమర్శించారు. పాలిచ్చే బర్రెను ఇంటికి పంపించి దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ తమను ఉద్దేశించి అంటున్నారని... కానీ అసెంబ్లీలో ఓ అటెండర్ మరో రకంగా చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. కంచర గాడిదను ఇంటికి పంపించి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నామని సదరు అటెండర్ అన్నారని తెలిపారు. యువత కష్టపడి రాష్ట్రాన్ని సాధించుకున్నది మీ కోసం పని చేయడానికి, మీ సమస్యలు తీర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పదేళ్లు ఇదే బాధ్యతల్లో ఉండి ఇరవై నాలుగు గంటలు మీకోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. మీరు ఆశీర్వదిస్తే పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందన్నారు.

# మాటల తూటాలు

**● కొనసాగిన వాకౌట్ల పర్వం ● అసెంబ్లీలో అధికార పక్షం వర్సెస్ విపక్షం ● కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ సభ్యులు ● మంత్రి మాటలపై నిలదీసిన బిఆర్ఎస్ సభ్యులు ● బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు,నిరసనలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేసీఆర్ నల్గొండ సభలో చేసిన వ్యాఖ్యల పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆ సమయంలో రేవంత్ చేసిన కామెంట్స్ పైన బీఆర్ఎస్ నేతలు సీరియస్ అయ్యారు. ముఖ్యమంత్రి బాష పైన అభ్యంతరం వ్యక్తం చేసారు. ఆ సమయంలో సభ నుంచి వాకౌట్ చేసారు. మీడియా పాయింట్ లో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వకపోవటంతో అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం రోజు బడ్జెట్ పైన చర్చ మొదలైంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి వాదనలు జరిగాయి. బీఆర్ఎస్ తరఫున చర్చను ప్రారంభించిన కడియం శ్రీహరి, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు,అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పాలకులు అనుసరిస్తున్న విధానాలకు సంబంధం లేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాద్ధాంతంపై కూడా ఆయన విమర్శలు చేశారు. నల్గొండ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్ ప్రస్తావించారు. ఆ సమయంలో కేసీఆర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల పైన బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు.

నల్లగొండ సభలో కేసీఆర్ తన గురించి అవమానకరంగా మాట్లాడారని, అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్యాంట్ పీకేసినా బుద్ధి మారలేదని వ్యాఖ్యానించారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజగోపాలడ్డి, సీఎం రేవంతడ్డి వ్యాఖ్యలకు నిరసనగా శాసనసభ నుంచి వాకౌట్ చేశారు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో మార్షల్స్ అభ్యంతరం చెప్పారు. అనుమతి ఇవ్వలేదు. ఎమ్మెల్యేలు మాట్లాడకూడదని ఎవుడు నిబంధన పెట్టారని చీఫ్ మార్షల్ ను ప్రశ్నించిన ఎమ్మెల్యేలు ..నిబంధన ఉంటే తమకు చుపించాలంటూ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. సిబ్బంది వారికి అనుమతి ఇవ్వకపోవటంతో అక్కడే నేల మీద బైఠాయించి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

# వాడివేడిగా అసెంబ్లీ సమావేశాలు



**● ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ పట్టు ● తగ్గేది లేదన్న ప్రభుత్వం ● బడ్జెట్‌పై చర్చ లో కడియం వర్సెస్ పొన్నం ● ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఇరుపక్షాలు దూకుడు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శన బాణాలు సంధించుకోగా బడ్జెట్ సమావేశాల్లో మరింత వాడీగా దాడులు సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలను ధృష్టిలో ఉంచుకునే ఇరుపక్షాలు దూకుడు పెంచాయి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నెగ్గిన కాంగ్రెస్ వాటి అమలుపై కనీసం దృష్టి సారించలేదని బీఆర్ఎస్ విమర్శించింది. బడ్జెట్ పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఆరు గ్యారెంటీలతోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు అమలు చేయాలంటే లక్షా 36వేల కోట్లు కావాలని....కానీ కాంగ్రెస్ అందులో సగం కూడా బడ్జెట్ లో కేటాయించలేదని మండిపడ్డారు. కేవలం 53వేల కోట్లు మాత్రమే కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. శ్రీహరి వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని రెండు నెలలు కూడా కాలేదని అప్పుడే ఎదురుదాడులు, ఉద్యమాలు ప్రారంభిస్తే ఎలా అంటూ చురకలు వేశారు. ఇచ్చిన హామీలపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న శ్రీధర్ బాబు...పథకాలు అమలు చేసేందుక క్షేత్రస్థాయిలో కసరత్తు జరుగుతోందన్నారు. ఇప్పటికే రెండు హామీలు దిగ్విజయంగా అమలు చేశామని గుర్తుచేశారు, మరో రెండు హామీలు త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. కనీసం వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించిందని కడియం శ్రీహరి విమర్శించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నెత్తిపై భస్మాసుర హస్తం పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ఎ మ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పదేపదే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గొప్పలు చెబుతున్నారని ఇందిరమ్మ రాజ్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఎమర్జెన్సీ నే అన్నారు. వెంటనే దీన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు అడ్డుకున్నారు. స్వాతంత్ర్యం ఏర్పడినప్పుడు కనీసం భారత్ లో సూది తయారు చేసే పరిశ్రమలు కూడా లేవని కానీ నేడు విమానాలు, రాకెట్లు తయారు చేసుకోగలిగే స్థితికి చేరామంటే కాంగ్రెస్ పుణ్యమేనని మండిపడ్డారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేవలం తెలంగాణ బడ్జెట్ పైనే మాట్లాడాలని అంతేకానీ దేశ రాజకీయాలు, గడిచిపోయిన కాలం గురించి ఎందుకు ప్రస్తావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ చర్చ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బడ్జెట్ లెక్కల్లో మాత్రం గత ప్రభుత్వాన్ని పొగుడుతూ ఉందని కానీ బయట మాత్రం తిడుతున్నారని శ్రీహరి అన్నారు. గత ప్రభుత్వ పాలన సరిగ్గా లేకపోతే తెలంగాణ తలసరి ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ లో అభివృద్ధి జరగకపోతే ఓటాన్ అకౌంట్ బడ్జెటే రూ. 2.75 లక్షలు ఎలా పెడతారన్నారు. బడ్జెట్ సమావేశాలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడం లేదని మండిపడిన కడియం...బడ్జెట్పై చర్చ జరుగుతుంటే ఆర్థిక మంత్రి గానీ, సీఎం రేవంత్ రెడ్డి కానీ సభలో లేరన్నారు.

# తెలంగాణలో 95 మంది డీఎస్పీలు బదిలీ

**● 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ రవిగుప్తా ● హైదరాబాద్తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలు ● సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులు బదిలీ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో 95 మంది డీఎస్పీలు బదిలీ అయ్యారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలు శాఖల్లో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలలో అధికారుల బదిలీలు జరిగాయి. తాజాగా పోలీస్ శాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేసినట్లుగా తెలుస్తోంది. గత మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసింది.

## నీకు చేతకాకుంటే దిగిపో...
# నేనే సీఎంగా ప్రమాణం చేస్తా

**● రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ ● నేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మేడిగడ్డను పునరుద్ధరించి చూపిస్తానన్న హరీశ్ ● నీళ్లు ఎత్తిపోసే బాధ్యతను కూడా తీసుకుంటా.. ● ఓట్లు, సీట్ల కోసం బురద రాజకీయమంటూ ఆగ్రహం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే క్రమంలో నీకు చేతనైతే దిగిపో అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను రిపెయిర్ చేయలేమని చెబుతున్నారని, అలా చేతకాకుంటే పదవి నుంచి దిగిపోవాలన్నారు. నేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మేడిగడ్డను వునరుద్ధరించి చూపిస్తా అక్కడి నుంచి నీళ్లు ఎత్తిపోసే బాధ్యతను కూడా తీసుకుంటానని రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు.

కాళేశ్వరం అంటే ఇదీ : మేడిగడ్డతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే పోయినట్లుగా కాంగ్రెస్ పార్టీ ఓట్లు, లోక్ సభ ఎన్నికల్లో రెండు మూడు సీట్ల కోసం బురద రాజకీయానికి పాల్పడుతోందని ఆరోపించారు. వాస్తవానికి కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, పదిహేను రిజర్వాయర్లు, పంతొమ్మిది సబ్ స్టేషన్లు, ఇరవై ఒక్క పంప్ హౌస్లు, 203 కిలో మీటర్ల టన్నెల్, 1531 కిలో మీటర్ల గ్రావిటీ కెనాల్, 141 టీఎంసీల సామర్థ్యం కలిగినటువంటిది అన్నారు. వీటన్నింటి సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. ఎమ్మెల్యేలను తీసుకు వెళ్లినప్పుడు మేడిగడ్డతో పాటు మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ సాగర్, పంప్ హౌస్, కూడవెల్లి వాగు, పక్కనే ఉన్న పచ్చటి పొలాలను కూడా చూపిస్తే బాగుండేదన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు కాళేశ్వరం వరప్రదాయిని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల రాజ్యసభ అభ్యర్థులు వీరే



హైదరాబాద్: కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. రేణుకాచౌదరి, అనిల్కుమార్ యాదవ్ పేర్లను ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకున్నట్లు జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లు దక్కనున్నాయి. మరోవైపు భారాస నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థిని ఆ పార్టీ ప్రకటించింది. వద్దిరాజు రవిచంద్ర అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ శాసనసభలో ఆ పార్టీకి ఉన్న బలం ప్రకారం ఒక రాజ్యసభ సీటు దక్కనుంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 15 వరకు గడువు ఉండటంతో.. వద్దిరాజు గురువారం నామినేషన్ వేయనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల పేర్లను వైసీపీ ఖరారు చేసింది. వైసీపీ నాయకులు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గొల్ల బాబురావు , మేడా రఘునాథడ్డి( రాజ్యసభ సభ్యులుగా పోటీ చేస్తారని వెల్లడించారు. రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్న సీఎం రమేశ్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పదవీ కాలం ఏప్రిల్లో ముగియనుండటంతో ఎన్నిక అనివార్యమైంది.



# జన్వాడలో ఉద్రిక్తత

**● ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు ● టవర్ ఎక్కి నిరసన తెలిపిన గ్రామస్థులు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో దళితులపై ఆర్ఎస్ఎస్, ఆధిపత్య వర్గాలు నిన్న రాత్రి రాళ్లు,ఇనుప రాడ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తూ,ఈ రోజు బి ఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్వాడకు వెళ్లగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. దీంతో గ్రామస్థులు టవర్ ఎక్కి నిరసన తెలిపారు. దాడిలో దళితులు తీవ్రంగా గాయపడి హాస్పిటల్ లో ఉంటే ఇప్పటికీ నిందితులను ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని మండిపడ్డారు. కనీసం పేద వర్గాల ప్రజల ప్రాణాలకు కూడా రాష్ట్రంలో రక్షణ లేదన్నారు. దాడి చేసిన నిందితులను అందుకు కారణమైన గ్రామపెద్దలను, ప్రజాప్రతినిధులందనరిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

నిందితులపై వెంటనే వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు,గ్రామస్థులు,బిఎస్పి నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.

## కేసీఆర్ అనుభవజ్ఞుడు... మేం ఆయనలా కాదు..
# అందుకే సలహా అడుగుతున్నాం!

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ అన్ని విషయాల్లోనూ అనుభవజ్ఞుడని... మేం ఆయనలా కాదని, అందుకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సలహాను అడుగుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చురక అంటించారు. మేడిగడ్డ, సుందిళ్లపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో విచారణ జరిపిస్తామని మంత్రి తెలిపారు. బుధవారం ఆయన తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము కేసీఆర్లా అనుభవజ్ఞులం కాదని ఎద్దేవా చేశారు. అందుకే డ్యామ్ సేఫ్టీ అథారిటీని సలహా అడుగుతున్నామన్నారు.

మేడిగడ్డ పగుళ్ల ఘటనపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుల అంచనాలను అడ్డగోలుగా పెంచారని విమర్శించారు. షార్ట్ టైమ్... హైఇంట్రెస్ట్తో అప్పులు తెచ్చారని ఆరోపించారు. గతంలో పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్ మీద విచారణ చేయిస్తామని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ అధినేత వస్తామని చెబితే స్వాగతిస్తామన్నారు.



# అటకెక్కిన ఆరు గ్యారెంటీలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయలేదని, బడ్జెట్ లో మొత్తం ఆత్మస్తుతి, పరనిందలే ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం ప్రజావాణిని వినడం లేదు.ఢిల్లీవాణినే వింటున్నారు. ప్రజావాణికి ఒక్క రోజే హాజరైన సీఎం వారానికి 2 సార్లు ఢిల్లీకి పయనమవుతున్నారు. అని వ్యాఖ్యానించారు. పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ? అని ప్రశ్నించారు. 2024-25 మధ్యంతర బడ్జెట్ పై బుధవారం నాడు శాసన మండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడారు. కౌన్సిల్ ప్రతిష్టను, గౌరవ మర్యాదలను భంగపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము సభను స్థంభింపజేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశారో ముఖ్యమంత్రి చెప్పాలని కోరారు. రానున్న ఐదేళ్లకు పునాది వేసే బడ్జెట్ లో మొదటి ఏడాదే ప్రజలకు ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పలేకపోయిందని తప్పుబట్టారు. బడ్జెట్ మొత్తం ఆత్మస్తుతి, పరనిందలతో ఉందని విమర్శించారు. గత ప్రభుత్వంపై నిందలు వేయడం తప్పా ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో బడ్జెట్ లో చెప్పలేదని అన్నారు. ఖర్చులేని అంశాలు, వివాదాస్పద అంశాలు, పార్లమెంటు ఎన్నికల వరకు ఏ విధంగా కాలయాపన చేయాలన్న అంశాలు తప్పా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుపై ఎక్కడా చెప్పలేదని వివరించారు. ఆరు గ్యారెంటీలు ఖురాన్, బైబిల్, భగవద్గీత అని ఎన్నికల సమయంలో పదేపదే ముఖ్యమంత్రి ప్రచారం చేశారని, కానీ ఆ గ్యారెంటీల్లో 10 శాతం అంశాలు కూడా బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి ప్రతినిత్యం ప్రజలను కలవాల్సిందే అన్న అపోహను కాంగ్రెస్ పార్టీ సృష్టించిందని, ఆ క్రమంలో ప్రజావాణి కార్యక్రమం పేరిట ప్రతి రోజు సీఎం ప్రజలను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించిందని, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడిచినా సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఒకరోజు మాత్రమే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారని ఎత్తిచూపారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మూసాపేట్ డివిజన్ - 23

**నిట్ నెం.30/GHMC/MPT/EE/2023-24,** **తేదీ: 13-02-2024**

పని పేరు: క్యాచ్‌పిట్ వర్క్. **అంచనా వ్యయం: 4.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 15-02-2024 ఉ॥ 11.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 19-02-2024 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ పి. సత్య నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్ - 23, సెల్: 9989930362. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in/ వద్ద చూడవచ్చును.

**సం/- ఎగ్జిక్యూటివ్ మూసాపేట్ డివిజన్ - 23, GHMC**

**DIPR.RO.No.10439-PP/CL/Advt/1/2023-24 , Dt : 14-02-2024**

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

**నిట్ నెం. 5/EE/DB/P&R/JGWL/2024,** **తేదీ: 13-02-2024**

1. జోగులాంబ గద్వాల్ జిల్లాలో 2వ కాల్ కోసం 2023-24 సంవత్సరానికి (3వ కాల్) రోడ్ల కోసం 4 (నాలుగు) A.M పనులకు మరియు 2023-24 సంవత్సరానికి (2వ కాల్) రోడ్ల కోసం 5 (ఐదు) A.M పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. 2. టెండర్లు టెండర్ షెడ్యూల్‌లను 16.02.2024 నుండి మ॥ 3.00 గంటలకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 19.02.2024లోపు మ॥ 3.30 గం॥ల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే https://tender.telangana.gov.inలో చూడవచ్చు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) డివిజన్, జోగులాంబ గద్వాల్**

**DIPR.RO.No.2707-DP/CL/Advt/1/2023-24, Dt : 14-02 -2024**

# సంపాదకీయం

editpage@suryaa.com

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం 2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను వంద రోజులలో కచ్చితంగా నెరవేర్చి తీరుతామని ఆర్భాటంగా ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ను పరిశీలిస్తే పట్టణ ప్రగతిని కాస్త పక్కన పెట్టి గ్రామీణ వికాసానికి కొంత ఊరట కలిగించినట్లు కనబడుతుంది. జాబ్ కేలండర్ ప్రకటన నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. పటిష్టమైన ఐటీ విధానం తెస్తామనడం వల్ల కొంతమేర ఐటీ విధానంలో మార్పులు వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖకు మొత్తం మీద తగ్గింపు ఉన్నప్పటికీ ఆరోగ్యశ్రీ పథకంలో కొంత పెరుగుదల ఊరట కలిగిస్తున్నది. ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం లేకుండా రాష్ట్రబడ్జెట్‌ను ప్రతిపాదించడం కొంత చర్చనీయాంశంగా మారింది. విద్యకు ఒక శాతం అదనపు కేటాయింపు చేయగా కళ్యాణ లక్ష్మికి ప్రత్యేక పద్దు లేకపోవడం కొసమెరుపు. ఆరు గ్యారంటీలకు మరియు గ్రామీణ వికాసానికి పెద్దపీట వేస్తూ బడ్జెట్ ప్రతిపాదన కనబడుతుంది. బడ్జెట్ లో ఈ రెండింటి వాటా సుమారు మూడోవంతు ఉండడం గమనార్హం. ఆరు గ్యారంటీల అమలుకు కనీసం 80

## అరకొర కేటాయింపులతో ఆశలు నెరవేరేనా?

వేల కోట్లు అవసరం పడుతుండగా కేవలం 53,196 కోట్లనే ప్రతిపాదించడం శోచనీయం. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500 చొప్పున ఆర్థిక సాయం,రూ. 500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రూ. 2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి ఏటా 6 కోట్ల రూపాయల వ్యయం కానుండగా,రూ. 500 కి గ్యాస్ సిలిండర్ అందించడానికి ఏటా రూ. 2,923 కోట్ల సబ్సిడీ అవసరం పడుతుంది. కాగా ఆర్టీసీ జీరో టికెట్ కొరకు నెలకు రూ. 300 కోట్లు కేటాయింపు చేయడం కొంత ఊరట కలిగిస్తున్నది. కాగా రైతు భరోసా పథకం కింద రైతులు,కౌలు రైతులకు ఎకరానికి ఏటా రూ. 15,000 చొప్పున,వ్యవసాయ కూలీలకు రూ. 12,000 చొప్పున ఆర్థిక సాయంతో పాటు వరి పంటకు క్వింటాలకు రూ. 500 చొప్పున బోనస్ ఇచ్చుటకు కనీసము 29 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసిన అవసరం ఉన్నది.

ఇందిరమ్మ ఇళ్ళను భారీ ఎత్తున చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకు కావలసిన నిధుల విషయంలో మాత్రం స్పష్టతనివ్వలేదు. ఏటా నియోజకవర్గానికి 3,500 ఇల్లు చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేటాయింపు మాత్రం కేవలం రూ. 7,740 కోట్లు ప్రతిపాదించింది. కానీ వాస్తవానికి రూ. 15 వేల కోట్లు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి అవుతుందని ఒక అంచనా. విద్యార్థులకు రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు గాను యువవికాసానికి రూ. 10 వేల కోట్లు అవసరం అవుతాయి. అట్లే గృహజ్యోతికి రూ. 4,164 కోట్లు,చేయూతకు రూ. 21వేల కోట్లు అవసరం పడనున్నాయి. వీటన్నింటికీ సరిపడా నిధులను కేటాయించకపోవడం వల్ల పూర్తిస్థాయి అమలు కొంత ప్రశ్నార్థకమేనని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు.


గ్రామీణ వికాసానికి రూ. 40,080 కోట్లు కేటాయించడం శుభ పరిణామం. గతంతో పోలిస్తే విద్యకు 1.05 శాతం అదనంగా కేటాయింపులు కొంత ఊరట కలిగిస్తున్నది. కానీ వైద్య ఆరోగ్యశాఖలో రూ. 661కోట్లు తగ్గుదల కొంత నిరాశ కలిగిస్తున్నది. ఆరోగ్యశ్రీ కి అయ్యే వ్యయాన్ని పెంచడం కొంత ఆశాజనక పరిణామం. పట్టణాల అభివృద్ధికి బడ్జెట్ లో తక్కువ కేటాయింపులే జరిగాయి. 129 మునిసిపాలిటీలు,12 కార్పొరేషన్లలో అభివృద్ధి పనులు,జీతభత్యాలు, నిర్వహణ వ్యయాల కింద రూ. 11,692 కోట్లు మాత్రమే కేటాయించడం కొంత నిరాశ కలిగిస్తున్నది. తాజా బడ్జెట్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తే సంక్షేమం వైపు కొంత మొగ్గు చూపినట్లు కనపడుతుంది. సంక్షేమానికి బడ్జెట్ లో రూ. 45,149 కోట్లు కేటాయించడం దీనికి నిదర్శనం. కాకపోతే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లకు కేటాయింపులు ప్రత్యేకంగా లేకపోవడం కొంత నిరాశ కలిగిస్తుంది. వాటి కయ్యే వ్యయాన్ని సంక్షేమ శాఖల నిధుల నుంచే తీసుకునే అవకాశం ఉంద ని తెలుస్తుంది. అట్లే ఈ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీ అంశాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం చూస్తుంటే దాన్ని విస్మరించారనే విమర్శ వినబడుతుంది.

బడ్జెట్ ను సమగ్రంగా పరిశీలిస్తే పన్ను ఆదాయం గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా కనబడుతుంది. రెవెన్యూ రాబడులు రూ. 2 లక్షల పైచిలుకు, మూలధన రాబడులు రూ. 68,585 గా పేర్కొనడం చూస్తుంటే ఆశల పల్లకిలో ఊరేగినట్లు కనబడుతుంది. స్థూలంగా రెవెన్యూ రాబడులను రాబట్టడం కొరకు పన్ను వడ్డింపు భారీగా ఉండడం ఖాయమని అంచనాకు రావచ్చు. గతేడాదితో పోలిస్తే మూలధన వ్యయం తగ్గడం కొంత వాస్తవ రూపాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు. రాష్ట్ర వృద్ధిరేటు 14.7%నుంచి 11.3% కి క్షీణించింది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా తగ్గింది. గతంతో పోలిస్తే ద్రవ్యలోటు అంచనాకు మించి పెంచబడింది. జిఎస్డిపి లో 3.5% చూపెట్టడంతో ఈ మేరకు ద్రవ్య లోటు కనబడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనే పన్నుల్లో వాటాను పెంచడం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను తగ్గించడం జరిగిందని తెలుస్తుంది. గత బడ్జెట్లో ప్రతిపాదించిన రుణాల కంటే ఏకంగా 50% ఎక్కువగా ఈసారి అప్పులపద్దు చూపడం,రుణ సమీకరణ మొత్తం బడ్జెట్లో 25% కావడం గమనార్హం.

ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ మోసం బయటపడిందని,కొండంత ఆశలు రేకెత్తించి గోరంత అమలు కూడా లేని బడ్జెట్ గా మారిపోయిందని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తుండగా, ఇది వాస్తవానికి దగ్గరగా ఉన్న బడ్జెట్ అని,సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. ఎవరి వాదోపవాదనలు ఎలా ఉన్నా బడ్జెట్ అంచనాలు పేదవాడిని ఏ మేరకు ఆదుకుంటాయో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాలి.

# తెలంగాణ రాజకీయాలలో శృతిమించుతున్న బూతు పురాణం

■ ప్రజాస్వామ్య దేవాలయం అసెంబ్లీలో దూషణ భూషణలు ■ ప్రతి విషయంలోనూ సహనం కోల్పోతున్న ముఖ్యమంత్రి, మంత్రులు ■ తామేమి తక్కువ తినలేదనంటున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ■ భావితరాలకు ఎలాంటి సంకేతాలు ఇస్తారని ప్రశ్నిస్తున్న పరిశీలకులు ■ రాజకీయాల్లో విలువలు తగ్గించేస్తున్నారంటూ మేధావుల ఆందోళనలు ■ రాజకీయం భావితరాలకు ఆదర్శంగా ఉండాల్సిందేనన్న ప్రజాస్వామ్యవాదులు



విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఎందరికో ఆదర్శవంతమైన మన దేశం నేడు అసెంబ్లీ వేదికగా బూతు పురాణాలు చర్చ జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు. మన అసెంబ్లీలో అధికార విపక్ష పార్టీల మధ్య జరిగే మాటలు యుద్ధం భావి భారత పౌరులకు రాజ్యాంగ విలువలు తెలిసే విధంగా పాఠాలు చెప్పే అధ్యాపకులు చెవులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ పార్టీల నేతలు బహిరంగ సభల్లో ఒకరిని ఒకరు విమర్శించుకుంటూ తమ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపే రాజకీయ ఉపన్యాసాలు కాస్త బూతు పురాణాలుగా మారాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న బూతు పురాణాలు బహిరంగ సభల నుండి అసెంబ్లీ వరకు చేరాయి. ఈ దఫా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జరుగుతున్న చర్చలు వ్యక్తిగత దూషణలకు వెళ్లి తీవ్రస్థాయి కి చేరుకున్న పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ అవినీతి మూలంగానే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగాయని అసెంబ్లీ నుండి నేరుగా ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఇంజనీరింగ్ నిపుణులతో పాటు మీడియా ప్రతినిధులు మేడిగడ్డకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికార పక్షం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు గత ప్రభుత్వ అవినీతిపై తీవ్ర విమర్శలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కె ఆర్ ఎం బి పరిధిలోకి కృష్ణా పరివాహ ప్రాంతాన్ని విలీనం చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చలో నల్గొండకు పిలుపునిస్తూ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పై, మంత్రులపై ఏం పీకడానికి మేడిగడ్డ కు వెళ్లారంటూ విమర్శించారు. మరుసటి రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మేడిగడ్డకు వెళ్లడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు మేడిగడ్డలో అవినీతి మూలంగానే పిల్లర్లు కుప్పకూలిపోయాయని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతున్న సందర్భంగా తీవ్ర విమర్శలు చేశారు. కెసిఆర్ పాయింట్ టుడే కొట్టారని, ఇక మిగిలిన అంగీలాగు ఉడగొడతారని విమర్శించడంతో కెసిఆర్ పై వ్యాఖ్యలను ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన చర్చ తీవ్రవాదోపవాదాలకు దారితీసింది. అతి పవిత్రమైన అసెంబ్లీలో అధికార విపక్ష సభ్యులు చేసుకుంటున్న వ్యక్తిగత దూషణలు పరశద పదజాలం ప్రజాస్వామ్య వాదులకు ఇబ్బందికరంగా మారింది. ఇదిలా ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గా ప్రమాణ స్వీకరం చేసిన తరువాత రెండు నెలల పాటు సంయమనంగా ఉం డగలిగారు. కానీ అసెంబ్లీ సమావేశాలతో సహా ఇప్పుడు ఏ మీటింగ్‌లో హాజరైనా, ప్రధానంగా మీడియా సమావేశాలలో సైతం ఆయన పూర్తిగా భాషమీద కంట్రోల్ తప్పి పో తున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. నిన్న మొన్నటి వరకు నాటి ముఖ్యమంత్రి కే చంద్ర శేఖరరావు మాట్లాడిన పదప్రయోగాలు, భాషను తీవ్రంగా విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తను కూడా అంతే దారుణమైన భాషతో కేసీఆర్‌పై ,బీఆర్ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటూ ఉండటం ఏ మాత్రం సహేతుకంగా కదన్నది మాత్రం జనం మాట. కానీ గతంలో కేసీఆర్ మాటల దాడిని తప్పు అని నిందించి ఇప్పుడు అదే తప్పు తాము చేస్తున్నామని చెప్పుకోవడం చూస్తుంటే పతనం దిశగా తాము అడుగులు వేస్తే తప్పేంటన్న భావన కనిపిస్తూ ఉంది. మరి రేవంత్ రెడ్డి ఎందుకింత అసహనానికి గురవుతున్నారు ?. ఇంద్రవెల్లి బహిరంగసభ, హైదరాబాద్ ప్రెస్ మీట్లలో ఆయన భాష ముఖ్య మంత్రి పదవికి శోభ తేచ్చేదేనా ? వాళ్లు అన్నారని.. వీళ్లు అంటే ఇక విలువలకు పాతరేనా ? అన్న భావన ఇప్పుడు తెలంగాణలోని ప్రజలలోనే కాదు తెలంగాణ రాజకీయాలను నిశితంగా పరిశీలించే ప్రతి ఒక్కరిలో కలుగుతోందన్నది యదార్థం. రాజకీయాలు హుందాగా ఉండాలని వ్యక్తిగత విమర్శలు, బూతులు తిట్టే వారిని ప్రజలు పోలింగ్ బూతుల్లోనే బుద్ది చెప్పాలని పద్మ విభూషణ్ వెంకయ్య నాయుడు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో చెప్పారు. ఆ సభా వేదిక మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆ సన్మానం నుంచి రేవంత్ రెడ్డి నేరుగా సెక్రటేరియట్‌కు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా కంట్రోల్ తప్పిపోయారు. ప్రతిపక్ష నేతను ఇష్టం వచ్చినట్లుగా దూషించారు. వెంటనే ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో గతంలో కేసీఆర్ అవే మాటలన్నారంటూ కొన్ని క్లిప్పులు ప్రచారంలోకి తెచ్చారు. కేసీఆర్ మాటలు తప్పు అని అప్పట్లో సమాజం ఖండించింది. ఆయన గొప్పగా మాట్లాడారని ఎవరూ అనలేదు. అప్పట్లో కాంగ్రెస్.. రేవంత్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తప్పు పట్టారు. మరి అదే తప్పును రేవంత్ రెడ్డి ఎందుకు చేశారు ?. అంత కంటే ఘోరంగా ఎందుకు మాట్లాడారు ? రేవంత్ రెడ్డి సాగునీటి ప్రాజెక్టుల అంశంపై బీఆర్ఎస్ తప్పులు చేసి తమపై నిందలు వేస్తుందని చెప్పే క్రమంలో ఆవేశ పడ్డారు. అక్కడ తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీ అనే ప్రజాస్వామ్య వ్యవస్థ మన దగ్గర ఉంది. అందులోనే చర్చ పెడతామని కూడా చెప్పారు. అంత మంచి పరిష్కారం బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఎదురుగా ఉన్నప్పుడు బూతులు తిట్టి ఈ అంశాన్ని పక్కదారి పట్టించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది ?

ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి కంట్రోల్ తప్పారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రభుత్వాలను పడగొట్టడానికి చాన్స్ వస్తే వదులుకోవని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ ఈ మాటల వల్ల ఆయన ప్రభుత్వం బలంగా మారుతుందా అంటే పెదవి విరవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది..రాజకీయాల విలువల్ని రాజకీయ నేతలు తగ్గిస్తున్నారన్నది నిజం. ఒకరు ఈ రోజు తప్పు చేశారని తర్వాత అధికారంలోకి వచ్చే వారు అంత కంటే ఎక్కువ తప్పు చేస్తున్నారు. అదేంటి అంటే అంతకు ముందు వారు చేశారు కదా అని దబాయిస్తున్నారు. అందుకే ఓడించి పక్కన పెట్టి మీకు చాన్సిచ్చారు. మీరు కూడా అలా చేస్తే ఎలా అని ఎవరైనా ప్రశ్నిస్తే కోపాలు వచ్చేస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు, సీఎం హోదా పరువు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని రాష్ట్ర పాలకుడు ఇప్పటికైనా గుర్తిస్తారని ఆశిద్దాం.

# 'రాజకీయాలకు రాచబాట' కటాలిన్ నోవాక్ రాజీనామా

■ పిల్లలను లైంగికంగా వేధిస్తున్న వ్యక్తికి క్షమాభిక్షపై సర్వత్రా ఆగ్రహం ■ అధ్యక్షురాలి భవనం ముందే జనం నిరసన ప్రదర్శనలు ■ హంగేరీ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్‌కు సవాలుగా మారిన రాజకీయ పరిణామాలు ■ చివరికి లైంగిక వేధింపుల దోషులకు దేశాధ్యక్షుడు క్షమాబిక్ష ప్రసాదించడం రద్దు ■ ఆపై రాజ్యాంగ సవరణను పార్లమెంటుకు సమర్పించిన హంగేరీ ప్రభుత్వం



- జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

క్షమాభిక్షను ప్రసాదించడంపై యావత్ దేశ ప్రజానీకాన్ని తీవ్ర అగ్రహావేశాలకు గురిచేసిన ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దశాబ్దానికి పైగా హంగేరియన్ రాజకీయ రంగంలో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న సంప్రదాయవాద ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్‌కు సన్నిహిత మిత్రురాలు అయిన హాంగరీ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ ఆ రకంగా క్షమాభిక్షను ప్రసాదించడంపై ప్రజలు ఏకంగా అధ్యక్షురాలి భవనం ముందే నిరసన జ్వాలలు రగిలించారు. ఈ వివాదం కుటుంబ – స్నేహపూర్వక విధానాలపై ప్రచారం చేసిన హంగేరీ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్‌కు సవాలుగా మారి రాజకీయ విపరిణామాలను తెచ్చిపెట్టిన దరిమిలా అంతిమంగా అధ్యక్షురాలు తన పదవిని కోల్పోవడం 'ప్రజాశక్తి విజయం'గా అభివర్ణించవచ్చు. ఈ రకంగా ఓర్బన్ ప్రభుత్వం దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ క్షమాపణపై ప్రజల ఎదురుదెబ్బను ఎదుర్కొన్నందున రాజకీయ నష్టాన్ని అరికట్టే దిశలో భాగంగా జూన్‌లో జరిగే యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఫిడెజ్ పార్టీ ఇకమీదట 'బాలలపై నేరాలకు పాల్పడిన వ్యక్తులను క్షమింపజేసే అధికారాలను అధ్యక్షుడికి కల్పించకూడదు' రాజీనామా చేయాలి' అని ఆ అధ్యక్షురాలు నివాసం ముందు ధర్నాకు దిగడం, ప్రధానితో పాటూ అధికార పక్షం మొత్తం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేయడం, అలాగే ప్రతిపక్షాల నుంచి కూడ తీవ్రస్థాయిలో విమర్శలు వెలువెత్తాయి. తత్ఫలితంగా గత శనివారం నాడు దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేయాల్సిన విషమ పరిస్థితి నెలకొనడం గమనార్హం.

"దోషి తాను పర్యవేక్షించిన పిల్లల దుర్బలత్వాన్ని దుర్వినియోగం చేయలేదు అని నమ్మి నేను గత ఏప్రిల్ నెలలో క్షమాపణ ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. ఆ క్షమాపణ చాలా మంది వ్యక్తులలో అయోమయం మరియు అశాంతికి కారణమైంది. దోషికి క్షమాభిక్షని ప్రసాదించే విషయంలో నేను తప్పుడు నిర్ణయాన్ని తీసుకున్నాను. నేను ముమ్మాటికి తప్పు చేశాను అని అంగీకరిస్తున్నాను. బాధితులందరికి క్షమాపణలు కోరుతున్నాను. నేను పిల్లల కుటుంబాలను రక్షించడానికి అనుకూలంగా ఉంటాను. నేను బాధితులందరికి అండగా నిలుస్తాను. పార్లమెంటు సభ్యురాలిగాను మరియు యూరోపియన్ పార్లమెంట్ జాబితా నాయకత్వం నుండి నేను వైదొలగుతున్నాను. మీరు నన్ను అధ్యక్షురాలిగా సంబోధించే చివరి ఈ రోజు ఈ క్షణం వరకు మాత్రమే ఉంటుంది. అంతిమంగా నేను ప్రజా జీవితం నుండి వైదొలుగుతున్నాను" అని వ్యాఖ్యానిస్తూ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ ఈ ఫిబ్రవరి 10 నాడు తన అధ్యక్ష పదవికి రాజీనామాను చేయడాన్ని స్పష్టంగా క్షమాభిక్ష నిర్ణయం కారణంగా ప్రజాభీష్టం ఆందోళన మేరకు ఆమె తన అధ్యక్షురాలు పదవికి రాజీనామా చేయడం తద్వారా 'తప్పు చేసిన వారు పదవులలో కొనసాగడం నైతికంగా ఏమాత్రం సరైనది కాదు' అనే సందేశాన్ని స్పష్టంగా వెల్లడించారు అని తప్పకుండా చెప్పవచ్చు. కాని నేడు ప్రజాసేవ అంటే ఏమిటో తెలియని వారు 'మేము ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చాము' అని ప్రగల్భాలు పలుకుతూ తీరా గెలిచాక అసలు ప్రజా సేవను విస్మరిస్తూ పలు కుంభకోణాలతో పాలుపంచుకుంటూ అడ్డంగా దొరికిపోవడాన్ని ప్రజలు సునిశితంగా గమనిస్తూనే ఉన్నారు. అంతిమంగా 'ప్రజా చెమట చుక్కల కష్టార్జిత వేల, లక్షల కోట్ల ధనాన్ని ఉన్నపళంగా దోచుకుంటున్న నేతలకు ప్రజాప్రతినిధులుగా కొనసాగే నైతిక హక్కు ఏమాత్రం లేదు' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ప్రజా సంక్షేమం పట్టని పాలకులు కటాలిన్ నోవాక్ మాదిరిగా స్వచ్ఛంధంగా రాజీనామాలు చేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ విధంగా హాంగేరీ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ రాజీనామా 'రాజకీయాలకు రాచబాట'గా నిలవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# తమిళ రాజకీయాలలో దళపతి విజయ్

■ నా జీవితాన్ని తమిళనాడు ప్రజలకు అంకితం చేస్తానంటున్న దళపతి ■ రాజకీయ పార్టీ పేరుగా "తమిజగ వెట్రి ఖజకం" ఖరారు ■ తన అభిమాన సంఘాన్నే రాజకీయ పార్టీగా మార్పు ■ తమిళనాడు రాజకీయాలలో సినిమా వారికి పెద్ద పీట ■ అయితే విజయకాంత్, కమల్‌హాసన్ లు మాత్రం పరాజితులు




-కిరణ్ ఫిషర్
7989381219

ప్రజాస్వామ్య భారత దేశంలో విభిన్న రాష్ట్రాలు, ప్రాంతాలు వివిధ రకాల రాజకియ పార్టీలు ఉన్నాయి, అందులో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చరిత్ర ఉంటుంది, అందులో దక్షిణా భారత దేశంలో తమిళనాడు రాజకీయం కూడా బిన్నంగా ఉంటుంది, ఇప్పుడు మరో హిరో దళపతి విజయ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు, ఏకంగా పార్టీ స్థాపించారు, దళపతి విజయ్ అందరికి తెలిసిన మూవీ స్టార్, తమిళనాడు లో అగ్ర కథానాయిక లలో ఒకరు తను, గత వారం క్రితం తన రాజకీయ పార్టీ పేరుగా "తమిజగ వెట్రి ఖజకం" ఖరారు చేసారు, రానున్న 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేయనున్నారు అని తెలిపారు, 2024 లోక్ సభ లో కూడా పోటీ లేదని, పార్టీ పెట్టిన తరువాత ఎలాంటి సినిమాకు ఒప్పుకోలేదని, ఉన్న సినిమా పూర్తి అయిన తరువాత పూర్తి స్థాయిలో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంట అని, అదేవిధంగా నా జీవితాన్ని తమిళనాడు ప్రజలకు అంకితం చేస్తా అని చెప్పారు, ఇదొక్కటే మార్గం ద్వారా నేను నా ప్రజలకు ఇవ్వగలిగినది,అని అన్నారు.

గతంలో తమిళనాడు రాజకీయాలు గమనిస్తే అందరు సినిమా రంగంలో అగ్ర కథానాయకులు రాజకీయంలో రాణించారు, అందులో ఎంజీ రామచంద్రన్, జయలలిత, ఏం కరుణానిధి, సి ఎన్ అన్నదురై, మరియు కెప్టెన్ విజయకాంత్, శివాజీ గణేశన్, శరత్ కుమార్, నెపోలియన్, ఏస్ ఎస్ రాజేంద్రన్, ఉన్నారు, ఎంజీ రామచంద్రన్ బలమైన నాయకత్వం ఏర్పాటు చేశారు, 1972 లో అన్నా డీఎంకే స్థాపించాడు, జయలలిత కూడా స్టాండ్ తీసుకొని పాపులారిటీ సంపాదించారు, అదేవిధంగా కమల్ హాసన్ కూడా 2018 లో రాజకియ పార్టీ పెట్టాడు, "మక్కల్ నీది మయాం" కానీ పార్టీ 2019-2021 ఒక్క సీటు కూడా గెలవలేదు, అదేవిధంగా విజయకాంత్ కూడా 2005 రాజకీయం లో వచ్చిన ఎక్కువ రోజులు నిలదొక్కుకోలేదు, అయన ఇటివల కాలం లో మరణించారు.

దళపతి విజయ్ అందరికీ తెలిసిన నటుడు, ఇతను ఉదయార్ కమ్యూనిటీ కి చెందినవాడు, మరియు ఇతను క్రిస్టియన్ కూడా, ఇతనికి ఒక ఒక అపవాదు కూడా ఉంది ఒక్కో సినిమాకు 150 కోట్లు పై మాటే తీసుకుంటాడు అని ఉంది, రజినీకాంత్ కూడా ఇటీవల కాలంలో తన రాజకీయ అరగేట్రం తిరస్కరించారు, అదే విధంగా కమాల్ హాసన్ పార్టీ కూడా పెద్దగా ప్రాచుర్యం లోకి రావడం లేదు.విజయ్ కూడా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి కోసం ప్లాన్ చేస్తున్నారు అని తెలుస్తుంది, ఇతను డీఎంకే కి మరియు అన్నా డీఎంకే కి ప్రత్యామ్నాయంగా ప్రజలు నమ్ముతారు అని చెప్పవచ్చు, విజయ్ కూడా తన స్ట్రాటజీ కూడా మహనీయులను బాటలో నడిచే విధంగా వాళ్ళ విధానాలు అనుసరించాలి అని అందులో బి ఆర్ అంబేద్కర్ దలిత్ హక్కులు, పెరియార్ రామస్వామి, కామరాజ్, వీళ్ళందరూ వెనుకబడిన తరగతుల, గురించి, కుల నిర్మూలనకు పోరాటం చేసిన వాళ్ళుగా ఉన్నారు, విజయ్ కూడా "ద్రావిడ" అనే పదం వాడకూడదు అని. నిర్ణయించుకున్నాడు, పార్టీ పేరులో కూడా పెట్టలేదు, విజయ్ కూడా తన నమ్మకం వివిధ రకాల పార్టీల ఓట్ల వల్ల గెలుస్తా అని నమ్మకం పెట్టుకున్నాడు, ఇంతక ముందు విజయ్ కూడా అంటి కరప్షన్ మూవ్మెంట్ 2011 యు జల్లికట్టు లాంటి కి మద్దతు పలికారు, 2018 లో "తుతుకుడి" బాధితులకు వల్ల తల్లితండ్రులకు పరామర్శ చేశారు, విజయ్ కి ముఖ్యంగా తమిళనాడు లో అనుకూలం ఎంటి అంటే తన సినిమాలే, అందులో తను యువకుడు పెద్ద అభిమానులు కల్గిన వ్యక్తి, ఇది సరైన సమయం అని చెప్పవచ్చు, అటు మరాఠీ మూలాలు, బీజేపీ ఆర్ఎస్ఎస్, కూడా తమిళ్ ని డామినేట్ చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నాయి, దీనిని తిప్పి కొట్టే వ్యక్తిగా విజయ్ ముందు ఉంటాడు, అయితే విజయ్ ముందుగా ఏ పార్టీ కి వ్యతిరేకంగా పోటీ చేస్తారో తెలియదు డీఎంకే నా అన్నా డీఎంకే నా? కొత్త వ్యక్తిగా ప్రత్యక్ష పోటీ రూలింగ్ ప్రభుత్వంపై చేస్తేనే బాగుంటుందని చెప్పవచ్చు, డీఎంకే మరియు అన్నా డీఎంకే కి సుమారు 50 ఏళ్ల చరిత్ర ఉంది, సుమారు 30 శాతం మేర ఓటు బ్యాంక్ కలదు, అందులో డీఎంకే ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానానికి డిజిటల్ రంగానికి ప్రాధాన్యత ఇస్తే, అన్నా డీఎంకే పాపులిస్ట్ పథకాలు కి ప్రధాన్యత ఇస్తుంది, అయితే విజయ్ ఇప్పటి నుండి 2026 సార్వత్రిక ఎన్నికల్లో ( తమిళనాడు) బూత్ స్థాయి కమిటీ లు వేసి, ప్రచారం ముమ్మరం చేయాలి లేకుంటే ముందే డీఎంకే అన్నా డీఎంకే కి గట్టి బలం ఉంది, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ను ఉత్తేజం చేయాలి, వాళ్ళే గెలుపు కు అవకాశం ఉంటది, మరొక అపవాదు కూడా కలదు విజయ్ పార్టీ బీజేపీ కి వత్తాసు పలుకుతూ ఉంటది అని ఉంది, దీనిపై కూడా క్లారిటీ ఇవ్వాల్సింది, ఇతని విజయ కూడా ఫ్యాన్స్ మీదనే ఆధారపడి ఉంది, ఎంజీఅర్, ఎన్టీ రామారావు లాంటి వారు ఆదర్శంగా తీసుకోవాలి, అతని నిబద్ధత, మరియు పార్టీ బలోపేతం చేయాలని కృషి పట్టుదల ఇవన్నీ ఉంటే గెలుపు కోసం పోరాటం తప్పనిసరి అని చెప్పవచ్చు ఎది ఏమైనా తమిళ రాజకీయం లో ఒక కొత్త మలుపు గా చెప్పవచ్చు.



# లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఈ ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ ఏకంగా వెయ్యి పాయింట్ల మేర వుంజుకుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు ఇందుకు దోహదం చేశాయి.సెన్సెక్స్ ఈ ఉదయం 71,035.25 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 71,555.19) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,809.84 వద్ద కనిష్ఠాన్ని తాకింది. దాదావు మధ్యాహ్నం 2 గంటల వరకు నష్టాల్లో కొనసాగిన సూచీ.. చివరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో భారీగా వుంజుకుంది. చివరికి 277.98 పాయింట్ల లాభంతో 71,833.17 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 96.80 పాయింట్ల లాభంతో 21,840.05 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, సన్ఫార్మా, టీసీఎస్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 83.03గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 82.85గా ఉంది.

## ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమలో జిఎస్టి ఆదాయం 6 రెట్లు పెరిగింది



అక్టోబర్ 2023 నుండి ఆన్లైన్ గేమింగ్ నుండి జిఎస్టి వసూళ్లు ఆరు రెట్లు పెరిగాయని, వచ్చే ఏడాది నాటికి ఈ రంగం నుండి ద్వారా రూ. 14,000 కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందనిమ , రెవెన్యూ సెక్రటరీ సంజయ్ మల్హోత్రా, సిబిఐఈ ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ మరియు సిబిటిఈ ఛైర్మన్ నితిన్ గుప్తా అన్నారు. దేశంలో ప్రత్యక్ష పరోక్ష పన్నులకు ఆన్లైన్ గేమింగ్ పరిశ్రమ సహకరిస్తోందన్నారు. కొత్త ట్యాక్స్ డిడక్టెడ్ ఆన్ సోర్స్ఫ్రేమ్వర్క్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఛ1,000 కోట్లకు పైగా రాబడిని పొందిందని కూడా హైలైట్ చేయబడింది. ఈ ఇటీవలి ప్రకటనలు రంగం యొక్క సామర్థ్యాన్ని మరియు పన్నుల విషయంలో ప్రభుత్వ వ్యూహాత్మక విధానాన్ని రెండింటినీ నొక్కిచెప్పారు. రెటస్పెక్టివ్ టాక్సేషన్ సమస్యపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, రెవిన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా సర్దుబాట్లను భావి అని పిలిచే ప్రభుత్వ వైఖరిని నొక్కి చెప్పారు. గత జిఎస్టి బకాయిలపై వివాదం కోర్టులో ఉంది, అయితే ముందుకు వెళుతున్నప్పుడు ఎటువంటి సమస్య లేదు - వారందరూ 28% చెల్లిస్తున్నారు మరియు వారు వాస్తవ విలువపై 28% చెల్లిస్తున్నారు అని రెవెన్యూ కార్యదర్శి అంగీకరించారు. ఆన్లైన్ గేమింగ్ పరిశ్రమ యొక్క ఉపయోగించని సామర్థ్యాన్ని ప్రభుత్వం ఉపయోగించుకోగలిగింది.అసిబిటిటి ఛైర్మన్ నితిన్ గుప్తా మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆన్లైన్ గేమింగ్ నుండి టిడిఎస్ దాదావుగా ఛ1,000 కోట్లను ఆర్జించిందని వెల్లడించారు. ఆన్లైన్ గేమింగ్లో వివాదాలను తగ్గించడంలో చట్టం మరియు 2023-24 బడ్జెట్లో మార్పులు కూడా సహాయపడతాయని న అన్నారు.సిబిఐసి ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, అక్టోబర్ 1, 2023 నుండి కొత్త పాలన ప్రారంభించినప్పటి నుండి ఆన్లైన్ గేమింగ్ నుండిజిఎస్టి వసూళ్లు 400% పెరిగి సగటున నెలకు రూ. 1,200 కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం నుంచి జీఎస్టీ ద్వారా నెలకు రూ. 220 కోట్లు వసూలు చేస్తున్నారని వివరించారు.

## 16 న భామాకలాపం 2 విడుదల



ఓటిటి ప్లాట్ఫారమ్స్‌లో రిలీజ్ అయ్యిన భామాకలాపం చిత్రంలో తన నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన ప్రియమణి ఇప్పుడు దాని సీక్వెల్ భామాకలాపం 2 తో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా గ్రాండ్ ఫ్రీ ప్రీమియర్లు త్వరలో జరగనుండగా రిజిస్ట్రేషన్లు ఓపెన్ అయ్యినట్లు చిత్ర బృందం ప్రకటించింది. తాజాగా ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ థియేటర్ ప్రీమియర్ల కోసం 15,000 రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యినట్లు మూవీ మేకర్స్ అధికారికంగా సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసి ప్రకటించారు.ఈ చిత్రం ఆహా వీడియోలో ఫిబ్రవరి 16, 2024న విడుదల కానుంది. క్రైమ్ కామెడీ ట్రాక్ లో రానున్న ఈ సినిమాలో ప్రియమణితో పాటు సీరత్ కపూర్, బ్రహ్మాజీ మరియు శరణ్య కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి అభిమన్యు దర్శకత్వం వహించగా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందించారు. విప్లవ్ నిషాదం ఎడిటర్గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.

## జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా గదర్2



హైదరాబాద్ : తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందిన ఛానళ్లలో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్ 2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేయనుంది. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కింది. బాలీవుడ్ స్టార్ యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్) ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కింది. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్ సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా

### ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ లో
## క్రాస్వర్డ్ బుక్ ఫెయిర్



హైదరాబాద్ 4: సైబరాబాద్ ఇనార్బిట్ మాల్లో 9 ఫిబ్రవరి 2024 నుండి 9 మార్చి 2024 వరకు వుస్తక ప్రదర్శన నెల రోజుల పాటు జరిగనుంది. సాహిత్య స్వర్గధామంగా అది ఫిక్షన్ అయినా లేదా నాన్ ఫిక్షన్ అయినా, ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఈ జాతర ఆసక్తిగల పాఠకులను మాత్రమే కాకుండా ప్రారంభకులను కూడా ఆకర్షించి, వారిని నడిచే గ్రంథాలయాలుగా మారుస్తుంది. వుస్తకాల సేకరణకు మించి, ఈ క్రాస్వర్డ్ ఫెయిర్ మార్చి 9 వరకు ప్రతి వారాంతంలో జరిగే కార్యకలాపాలతో అదనపు ఉత్సాహాన్ని ఇస్తుంది. శనివారాల్లో, సందర్శకులు మరియు జూనియర్ సందర్శకులు కథ చెప్పే ప్రపంచంలో మునిగిపోతారు మరియు డిఐవి క్రాఫ్ట్ సెషన్లలో పాల్గొనవచ్చు. ఆదివారాల్లో, పిల్లల్లో వుస్తకాల పై ప్రేమను ప్రోత్సహించడానికి సంతోషకరమైన కార్యకలాపాలు మరియు వరాప్లతో వినోదం కొనసాగుతుంది. అన్ని కార్యకలాపాలు సాయంత్రం 6:00 గంటల నుండి లెవల్ 2లో జరుగుతాయి. ఈ సీజన్ మొదలవుతున్న కొద్దీ మాల్లో ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి! బాత్ బాడీ వర్క్స్ , మిఅ బై తనిష్క్ , ఒరా , నైకా లక్స్ , అప్ట్రానిక్స్ , డైసన్ , ఫరెవర్ న్యూ మరియు మరెన్నో వంటి మీకు ఇష్టమైన బ్రాండ్ల నుండి ప్రత్యేకమైన డీల్లను అన్వేషించడం ద్వారా వాలెంటైన్స్ సీజన్ను స్వీకరించండి. మీరు ఒక ప్రత్యేక వ్యక్తిని ఆశ్చర్యపరిచేందుకు లేదా మిమ్మల్ని మీరు చూసుకోవాలని ప్లాన్ చేస్తున్నా, ఈ బ్రాండ్లు మీకు తోడ్పడతాయి.

## అగర్తల ఎన్ఎస్టిఐలో విమెన్ హాస్టల్ క్యాంపస్ ప్రారంభం

జాతీయ మహిళా దినోత్సవం సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా, భారత ప్రభుత్వ విద్య మరియు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, మహిళా అగర్తల కోసం జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థను ప్రారంభించారు మరియు కూడా గుజరాత్లోని వడోదరలో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ మైలురాళ్లు నారీశక్తికి సాధికారత కల్పించే దిశగా గణనీయమైన పురోగతిని సూచిస్తాయి, నైపుణ్యాభివృద్ధిని అభ్యసిస్తున్న మహిళా ట్రైనీలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం కోసం ఈ క్యాంపస్ ఆరంభమైంది. ఈ సందర్భంగా కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన వర్చువల్ ప్రసంగంలో, జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వడోదరలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మరియు బాలికల హాస్టల్ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమాలు తూర్పు మరియు పశ్చిమ భారతదేశంలోని రెండు ముఖ్యమైన కేంద్రాలలో మహిళా సాధికారతకు నిజమైన చిహ్నాలుగా నిలుస్తాయి. ఈ ప్రాంతంలోని మహిళలకు నైపుణ్యాలు, దృఢత్వంతో సన్నద్ధం చేసే దిశగా వారు కృషి చేస్తారు మరియు గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఊహించిన మహిళా నాయకత్వ అభివృద్ధిలో సహాయం



చేస్తార న్నారు. ప్రారంభోత్సవ వేడుక లో సామాజిక న్యాయం మరియు సాధికారత రాష్ట్ర మంత్రి ప్రతిమా భూమిక్, త్రివుర ముఖ్యమంత్రి , ప్రొఫెసర్ (డా.) మాణిక్ సాహా ,తదితరులు హాజరయ్యారు.

## అవి కేవలం ఆదాయపన్ను సోదాలు మాత్రమే

ఫిబ్రవరి 7 నుంచి 9వ తేదీ వరకు మా ప్రాంగణంలో జరిగినవి కేవలం ఆదాయపన్ను సోదాలు మాత్రమే. ఎక్కడైనా పన్ను ఎగవేతలు ఉన్నాయా అని చూసేందుకు సర్వసాధారణంగా జరిగేవే తప్ప, అందులో ఈడీ తీసుకున్న చర్యలేవీ లేవు. ఐసీసీఎస్ఎల్కు సంబంధించిన మొత్తం బృందం అంతా ఆదాయపన్ను అధికారులకు పూర్తిగా సహకరించింది. వారికి అప్పగించిన పని వారిని చేసుకోనిచ్చింది. ఇప్పుడు ఆదాయపన్ను సోదాలు కూడా పూర్తయ్యాయి, ఐసీసీఎస్ఎల్ తన రోజువారీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించింది. ఛైర్మన్ సోజన్ వి. అవిరాచన్, బోర్డులోని ఇతర సభ్యులు, సీనియర్ అధికారులు ఎవరూ పరారీలో లేరు. సభ్యులు, వాటాదారులకు విశ్వాసం కలిగించడానికి ఐసీసీఎస్ఎల్, దాని అనుబంధ సంస్థల వివరణాత్మక ఆస్తి సారాంశాన్ని ఐసీసీఎస్ఎల్ విడుదల చేస్తుంది; దీనివల్ల సొసైటీ స్థిరత్వం గురించి ప్రశ్నలేవీ ఇక తలెత్తవు. గతంలో కూడా, ఐసీసీఎస్ఎల్ ఎలాంటి ఆలస్యం లేకుండా అన్ని డిపాజిట్లను మెచ్యూరిటీ సమయానికి సరిగ్గా చెల్లించిన ఖ్యాతిని కలిగి ఉంది. ఎలాంటి భయాందోళనలు సృష్టించకపోతే భవిష్యత్తులో కూడా ఈ నిజాయితీతో కూడిన పద్ధతి కొనసాగుతుంది. ఆయా గడువు తేదీల్లో, డిపాజిట్లు మెచ్యూర్ అయిన రోజునే చెల్లించే స్థితిలో ఐసీసీఎస్ఎల్ ఉంది. ఉన్నట్టుండి ఒకేసారి పెద్ద మొత్తంలో డిపాజిట్లు విత్డ్రా చేసుకునే పరిస్థితి ఉంటే మాత్రం.. బ్యాంకులు లేదా మరే ఇతర బలమైన ఆర్థిక సంస్థలు కూడా దాన్ని తట్టుకోలేవని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని మేము ఖచ్చితంగా నమ్ముతున్నాము! ఇలాంటి భయాందోళనలు, వదంతులు, అకాల డిపాజిట్ల విత్డ్రా డిమాండ్ల వరద ప్రతి ఒక్కరికీ నష్టమే కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు ఇండియన్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఛైర్మన్సో జన్ వి. అవిరాచన్

INDIAN COOPERATIVE CREDIT SOCIETY LIMITED
(Multi State Cooperative Societies Act 2002)

## బిఎండబ్ల్యూ జోయ్‌టౌన్ రెండవ ఎడిషన్ వస్తోంది

బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా తన మ్యూజిక్ అండ్ డ్రైవింగ్ ఫెస్టివల్ - జోయ్టౌన్ రెండవ ఎడిషన్ను అందుబాటులోకి తీసుకు వస్తోంది. ముంబయిలోని బ్రాండ్ అభిమానులను మరియు ఔత్సాహికులకు రెండు రోజుల పాటు లీనమయ్యే బ్రాండ్ అనుభవ ఉత్సవాన్ని 12-13 ఏప్రిల్ 2024న ముంబయిలోని మహాలక్ష్మి రేస్కోర్స్లో నిర్వహించనున్నారు.

జోయ్టౌన్లో భాగంగా బిఎండబ్ల్యూ మినీ మరియు బిఎండబ్ల్యూ మోటోరాడ్ కార్లు మరియు బైక్లు, సంగీతం, వినోదం మరియు గాస్ట్రోనమికల్ డిలైట్ల కచ్చితమైన మిక్స్గా ఒక వినూత్నమైన అనుభవాన్ని అందిస్తుంది.

బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా, ప్రెసిడెంట్, విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ, డ్రైవింగ్ థ్రిల్, సంగీతానికి సంబంధించిన శక్తివంతమైన ప్రపంచాన్ని అందించే రెండవ ఎడిషన్ను ముంబయికు తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది. జోయ్టౌన్లో భాగంగా బిఎండబ్ల్యూ మినీ మరియు బిఎండబ్ల్యూ మోటోరాడ్ తత్వానికి అద్దం పట్టే వేడుక. ఇది ప్రముఖ సంగీతకారుల ఎలక్ట్రిఫైయింగ్ లయలతో మా మార్గదర్శక ఆటోమోటివ్ వురోగతిని మిళితం చేస్తుంది. మేము జోయ్టౌన్లో మరవురాని ప్రయాణానికి హామీ ఇస్తున్నాము. ఇక్కడ కచ్చితమైన ఇంజనీరింగ్ పూర్తి అభిరుచిని కలుస్తూ, ప్రతి వీధి అసాధారణమైన మరియు




చిరస్మరణీయ అనుభవాల కోసం ఒక వేదికగా మార్చుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.

## వాలెంటైన్ క్యాపిటల్స్ : సింపుల్ చెక్ అవుట్ స్కాన్ వృద్ధి

హైదరాబాద్, : వాలెంటైన్స్ వీక్కు ముందు అహ్మదాబాద్, హైదరాబాద్ మరియు పూణే వంటి అభివృద్ధి చెందుతున్న మెట్రోలు 100% వృద్ధిని సాధించడం ద్వారా అసలైన మెట్రోలైన ముంబై, న్యూఢిల్లీ మరియు బెంగళూరులలో కొత్త వాలెంటైన్స్ రాజధానిగా మారాయి. సింపుల్ చెక్అవుట్ స్కాన్ ప్రకారం, గత సంవత్సరం ఆన్లైన్ లావాదేవీలలో. ఆహారం మరియు పానీయాలు, శీఘ్ర వాణిజ్యం, ప్రయాణం, అందం, వ్యక్తిగత సంరక్షణ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి కేటగిరీలతో ఫిబ్రవరి 1-14 మధ్యాహ్నం నుండి సింపుల్ 1-ట్యాప్ చెక్అవుట్ ద్వారా పాన్-ఇండియా లావాదేవీలలో 100% వృద్ధి నమోదైంది

ఇక్కడ, అహ్మదాబాద్, హైదరాబాద్ మరియు పూణే వంటి అభివృద్ధి చెందుతున్న మెట్రోలు లావాదేవీలలో వరుసగా 150%, 136% మరియు 154% వృద్ధిని సాధించగా, బెంగళూరు మరియు న్యూఢిల్లీ వంటి అగ్ర మెట్రోలు 103% మరియు 54% వృద్ధిని సాధించగా, ముంబై 24 డిమాండ్లో స్వల్ప పెరుగుదలను నమోదు చేసింది.


Simpl

ఈ ట్రెండ్పై సింపుల్ వ్యవస్థాపకుడు మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిత్యా శర్మ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వాలెంటైన్స్ వీక్ని జరువుకునే వయస్సు గల వినియోగదారులు పెరుగుతున్నందున, వారు తమ వైవిధ్యమైన అవసరాలను, సౌకర్యవంతంగా తీర్చుకోవడానికి ఆన్లైన్కి వెళ్తున్నారు. అహ్మదాబాద్, హైదరాబాద్ మరియు వుణె వంటి అభివృద్ధి చెందుతున్న మెట్రోలకు చెందిన మిలియన్ల మంది వినియోగదారులు ఫిబ్రవరి మొదటి రెండు వారాల్లో తమ ఏర్పాటు చేసిన మెట్రో ప్రత్యర్థుల కంటే డిమాండ్ పరంగా, వినియోగదారుల ప్రవర్తనలో గణనీయమైన మార్పుతో ఎక్కువ ఖర్చు చేయడాన్ని మేము చూశాము. ముఖ్యంగా, వాలెంటైన్స్ వీక్ అన్ని వయసుల వారి పండుగగా ఎలా మారుతుందో ప్రతిబింబిస్తూ, అధిక వయస్సు గల వినియోగదారుల ద్వారా ఎక్కువ ఖర్చులు కూడా ఈ సంవత్సరం టాప్ మెట్రోలలో ప్రత్యేకంగా నిలిచాయన్నారు.

## ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు 10,000 స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్ : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ ), మహీంద్రా సార్థి అభియాన్ స్కాలర్షిప్ల ద్వారా ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు సాధికారత కల్పించేందుకు తమ నిబద్ధతను కొనసాగించింది, బాలికల ఉన్నత విద్యా హక్కుకు మద్దతు ఇవ్వడం ద్వారా వారి జీవితాలలో పరివర్తన తీసుకురావటానికి చిన్న సహకారం అందించడానికి చేపట్టిన ఒక కార్యక్రమమిది. మహీంద్రా అండ్ మహీంద్రా కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ శ్రీ జలజ్ గుప్తా సమక్షంలో తమిళనాడులోని నమక్కల్లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యక్ష ఖాతా బదిలీ ద్వారా స్కాలర్షిప్లు అందించబడ్డాయి.

మహీంద్రా మహీంద్రా లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్, జలజ్ గుప్తా మాట్లాడుతూ, కమ్యూనిటీలకు సాధికారత కల్పించడంలో మరియు స్థిరమైన సామాజిక ప్రభావాన్ని సృష్టించడంలో మేము ముందంజలో ఉన్నాము. ఈ ప్రత్యేకమైన కార్యక్రమం దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరుకుంది, ఇది సానుకూల మార్పును పెంపొందించడానికి మరియు యువతుల ఆకాంక్షలను కొనసాగించడానికి ఒక వేదికతో సాధికారత కల్పించడానికి మా అచంచలమైన నిబద్ధతను



ప్రతిబింబిస్తుంది. మహీంద్రా సారథి అభియాన్ అనేది ట్రక్ డ్రైవర్ కమ్యూనిటీకి కృతజ్ఞతలు తెలియజేసేందుకు మాదైనా మార్గం మరియు వారి కుమార్తెలకు విద్యను అందించడంలో చూపిన ఆదర్శప్రాయమైన కృషిని తెలియజేస్తుంది... అని అన్నారు

## అతిపెద్ద పునరుత్పాదక శక్తి అదానీ గ్రీన్ పార్క్

అహ్మదాబాద్ : భారతదేశవు అతిపెద్ద వునరుత్పాదక శక్తి కంపెనీ మరియు ప్రపంచంలో రెండవ అతిపెద్ద సోలార్ పివి డెవలపర్ అయిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ , గుజరాత్లోని ఖవ్డాలో జాతీయ విద్యుత్తును సరఫరా చేయడం ద్వారా 551 మెగావాట్స్ సౌర సామర్థ్యాన్ని ప్రారంభించింది. రహదారులు - కనెక్టివిటీతో సహా ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు స్వీయ-నిరంతర సామాజిక పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ద్వారా ఖవ్డా ఆర్ఈ పార్క్పై పనిని ప్రారంభించిన 12 నెలల్లో ఈ మైలురాయిని సాధించింది. ఏజిఈఎల్ తన 8,000-బలమైన శ్రామికశక్తికి రాన్ ఆఫ్ కచ్ యొక్క సవాలు మరియు బంజరు భూభాగాన్ని నివాసయోగ్యమైన వాతావరణంగా మార్చింది.



అదానీ గ్రీన్ ఎనర్జీ సౌర మరియు పవనాల కోసం ప్రపంచంలోని అత్యంత విస్తృతమైన వునరుత్పాదక ఇంధన పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా రూపొందుతోంది అని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు

### స్కోడా ఆటో ఇండియా
## స్లావియా స్టైల్ ఎడిషన్ విడుదల



ముంబై, రెండేళ్లలో లక్ష అమ్మ కాలను సాధించిన తర్వాత మొదటి ఉత్పత్తి చర్యగా, స్కోడా ఆటో ఇండియా తన బెస్ట్ సెల్లింగ్, ఫైవ్-స్టార్ సేఫ్, క్రాష్-టెసెట్డ్ సెడాన్ యొక్క స్లావియా స్టైల్ ఎడిషన్ను పరిచయం చేసింది. ఉత్పత్తి గురించి, స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ: స్లావియా స్టైల్ ఎడిషన్ మా వివేకం గల కస్టమర్లను వినడానికి మరియు మా కస్టమర్ల కోసం చాలా ప్రత్యేకమైన, ఇంకా అధిక విలువ కలిగిన ఉత్పత్తిని అందించడానికి మరో ఉదాహరణ. ఇది చాలా పరిమిత సంఖ్యలో వస్తుంది, మా కస్టమర్ల కోసం చాలా దృష్టి కేంద్రీకరించబడింది, కానీ భారతదేశం అంతటా మా 200-ప్లస్ సేల్స్ టచ్పాయింట్లలో అందుబాటులో ఉంటుంది. అని అన్నారు.

### ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్
## ప్రొ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ ఆరంభం

ICICI PRUDENTIAL LIFE INSURANCE

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసిఐసిఐ ప్రొ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ను ప్రారంభించింది, ఇది కస్టమర్లు క్రమబద్ధమైన విరాళాలు అందించడానికి మరియు ఆర్థికంగా స్వతంత్ర రిటైర్డ్ జీవితాలను గడపడానికి కావలసిన రిటైర్మెంట్ కార్పస్ను రూపొందించడానికి వీలు కల్పించే పన్ను సమర్థవంతమైన పెన్షన్ అందచేయనుంది. ఈ ప్రత్యేకమైన ఉత్పత్తి భారతదేశవు మొట్టమొదటి ఉత్పత్తి, ఇది పెట్టుబడి పెట్టబడిన మూలధనం యొక్క వినియోగదారుల భద్రత, కాంప్లిమెంటరీ హెల్త్ చెకప్లు మరియు పాక్షిక ఉపసంహరణలను అందిస్తుంది. లిక్విడిటీ అవసరాలను తీర్చడానికి వీలుగా మూడు సంవత్సరాల వ్యవధి తర్వాత కస్టమర్లు చేసిన విరాళాలలో 25% వరకు ఉపసంహరించుకోవచ్చు. అంతేకాకుండా, వార్షిక బోనస్, మరియు ప్రకటించబడినప్పుడు, కార్పస్ను మరియు తత్ఫలితంగా యాన్యుటీని మరింత పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ మిస్టర్ అమిత్ పాల్టా మాట్లాడుతూ, దేశంలో వేగంగా మారుతున్న కుటుంబ నిర్మాణాలతో పదవీ విరమణ ప్రణాళిక చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఐసిఐసిఐ ప్రొ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటానికి అవసరమైన రిటైర్మెంట్ ఫండ్ను నిర్మించడానికి కస్టమర్లు క్రమం తప్పకుండా విరాళాలు అందించడానికి వీలుగా పన్ను సమర్థవంతమైన ఉత్పత్తి రూపొందించబడిందన్నారు.

## టెక్స్‌టైల్స్ రంగంలోకి టిసిజి



సూరత్ : గార్డెన్ సిల్క్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,250 కోట్ల ఎఫ్డివై నూలు విస్తరణ ప్రాజెక్ట్, దాని దూరదృష్టిగల ఛైర్మన్, డాక్టర్ పూర్ణేందు ఛటర్జీ నాయకత్వంలో ద ఛటర్జీ గ్రూప్ (టిసిజి ) వస్త్ర రంగంలో వేగవంతమైన వురోగతికి నాంది పలికింది. జోల్వాలో ఉన్న అత్యాధునిక తయారీ ప్లాంట్తో, అధిక నాణ్యత గల పాలిస్టర్ చిప్స్, పిఓవై, ఎఫ్డివై మరియు ఇతర ప్రత్యేక నూలులను ఉత్పత్తి చేస్తుంది మరియు ఐకానిక్ గార్డెన్ వరేలీ బ్రాండ్ చీరలు మరియు దుస్తుల సామగ్రి యొక్క సమకాలీన కలెక్షన్ ను కలిగి ఉంది, ఛటర్జీ గ్రూప్, ప్రపంచవ్యాప్తంగా యుఎస్డి 8 బిలియన్ల పెట్టుబడులు పెట్టడంతో పాటుగా నిజంగా రేపటి గార్డెన్ ను సృష్టిస్తుంది.

మేము టిసిజి ఛైర్మన్ డాక్టర్ పూర్ణేందు ఛటర్జీ యొక్క బలమైన వస్త్ర లక్ష్యాన్ని సాకారం చేయటానికి కట్టుబడి ఉన్నాము. అని డి.పి.పాత్ర, హోల్ టైమ్ డైరెక్టర్ మరియు సిఇఒ అన్నారు.

## ఎంఎఫ్ ఇన్వెస్టర్ గ్రీవెన్స్

Association of Mutual Funds in India (AMFI)

ముంబై, సెప్టెంబరు 30, 2023తో ముగిసిన అర్ధ సంవత్సరంలో పెట్టుబడి దారులు మరియు పంపిణీదారుల నుండి వచ్చిన ఫిర్యాదులు/ఫిర్యాదుల సంఖ్య కేవలం 485 మాత్రమేనని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా పంచుకుంది. వీటిలో 428 ఫిర్యాదులు ఇన్వెస్టర్లు/డిస్ట్రిబ్యూటర్ల నుంచి నేరుగా అందగా, సెబీ ద్వారా 57 ఫిర్యాదులు అందాయి. అదే కాలానికి, బలమైన ఈక్విటీ మార్కెట్, స్థిరమైన వడ్డీ రేట్లు మరియు బలమైన ఆర్థిక వృద్ధితో సహా అనుకూల పరిస్థితుల కారణంగా ఏప్రిల్ 2023లో నికర ఏయుఎం 41,61,821.62 కోట్ల నుండి సెప్టెంబర్ 2023 చివరి నాటికి 46,57,755.22 కోట్లకు పెరిగింది. పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు,ఎంఎఫ్ పరిశ్రమపై ఫిర్యాదులు తక్కువగా ఉన్నాయని డేటా సూచిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో వచ్చిన మొత్తం ఫిర్యాదుల సంఖ్య 619 కాగా, ఇన్వెస్టర్లు/పంపిణీదారుల నుండి నేరుగా 494 ఫిర్యాదులు అందాయి మరియు సెబీ ద్వారా 125 ఫిర్యాదులు అందాయి.


### ఐఐటీ/జజే ఈఈ (మెయిన్) ఫేస్-1లో
## నెల్లూరు ఆకాష్ విద్యార్థుల హవా



ఎన్టిఏ విడిదల చేసిన జే ఈఈ (మెయిన్) ఫేస్-1 2024 పరీక్ష ఫలితాలలో నెల్లూరు ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అద్భుత శాతం ను సాధించి ప్రతిభ కనబరచారు. నెల్లూరు ఆకాష్ ఇనిస్టిట్యూట్ క్యాంపస్ నుంచి జె.హర్షవర్ధన్ జాతీయ స్థాయిలో 99.82 శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదే విధంగ జి. ప్రతాప్ నాయుడు, 99.42, జె. లోకేష్ 99.24, విక్రమ్ రెడ్డి 97.29, దివ్యశ్రీ 97.18 మరియు సాయి జ్యోతిర్మయి 97.05 శాతం ను జాతీయ స్థాయిలో సాధించారు. ఒకే క్యాంపస్ నుండి 95 పర్సంటైల్ కు పైగా 13 మంది విద్యార్థులు, 90 పర్సంటైల్ కు పైగా 17 మంది విద్యార్థులు సాధించారు.అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఆకాశ సంస్థ యజమాన్యం మరియు అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమము లో అకడమిక్ హెడ్ ఇంజినీరింగ్ హనుమాన్ ప్రసాద్ , అకడమిక్ హెడ్ మెడికల్ అనిల్ , బ్రాంచ్ హెడ్ రాజశేఖర్ , అధ్యాపక బృందం, అడ్మిన్ యాసిన్ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# అమెరికాలో కేబినెట్ సభ్యుడిపై అభిశంసన

వాషింగ్టన్: అమెరికా హోమ్ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ అలెజాంద్రో మయోర్కాస్పై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం మంగళవారం అక్కడి ప్రతినిధుల సభలో నెగ్గింది. దాదాపు 150 ఏళ్లలో ఓ కేబినెట్ సభ్యుడిపై ఇలా జరగడం ఇదే తొలిసారి. అమెరికా- మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలను నివారించటంలో ఆయన విఫలమయ్యారని ఆరోపిస్తూ రిపబ్లికన్లు ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. రిపబ్లికన్ పార్టీకి పట్టున్న ప్రతినిధుల సభలో అతి స్వల్ప మెజారిటీతో (214-213) వారు పైచేయి సాధించారు. ఈ అంశం ఇప్పుడు డెమోక్రాట్ల ఆధిక్యం ఉన్న సెనెట్కు చేరుతుంది. అక్కడ నెగ్గితేనే మయోర్కాస్ అభిశంసన అమల్లోకి వస్తుంది. ఆయనకు మద్దతుగా ఓటు వేసిన వారిలో ముగ్గురు రిపబ్లికన్ సభ్యులూ ఉన్నారు. మోపిన అభియోగాలు అభిశంసన స్థాయివి కాదని.. దీని వల్ల రాజ్యాంగ విలువలు దెబ్బతింటాయని వారు చెప్పారు. పైగా దీని వల్ల అక్రమ వలసల సమస్య పరిష్కారం కాదని వివరించారు. మయోర్కాస్పై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా మండిపడ్డారు. దీన్ని రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. రిపబ్లికన్లది రాజకీయ కుట్ర అన్నారు. మయోర్కాస్ గౌరవప్రదమైన పబ్లిక్ సర్వెంట్ అని కొనియాడారు. శరణార్థిగా కుటుంబంతో అమెరికాకు వచ్చిన ఆయన రెండు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్నారని తెలిపారు. చట్టాన్ని నిబద్ధతతో అమలు చేశారన్నారు. మరోవైపు దేశ సరిహద్దులను రక్షించటంలో మయోర్కాస్ విఫలమయ్యారని రిపబ్లికన్లు ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన స్పీకర్ మైక్ జాన్సన్ సైతం అభిశంసనను సమర్థించారు.



# ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ..



దిల్లీ: దేశ రాజధాని శివార్లలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు చేపట్టిన దిల్లీ చలో నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం తరువాత ఆందోళనల్లో పాల్గొనేందుకు మరింత మంది రైతులు రానున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు గ్రామాల మీదుగా పెద్ద వాహనాలు వెళ్లకుండా అధికారులు రోడ్డుపై కందకాలు తవ్వారు. దిల్లీలో 144 సెక్షన్ అమలు, రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మంగళవారం దిల్లీ సరిహద్దుకు చేరుకున్న రైతులు రాత్రంతా రోడ్లపైనే గడిపారు. ఆందోళనల్లో పాల్గొనేందుకు వచ్చిన వారి కోసం బుధవారం ఉదయం టీ, అల్పాహారాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా.. తమ డిమాండ్లు నెరవేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని రైతు సంఘాల నాయకులు తెలిపారు. అయితే, రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని, వాటిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని వారికి విజ్ఞప్తి చేశారు. మరోసారి చర్చలకు రావాలని ప్రభుత్వం ఆహ్వానించింది. మరోవైపు వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న అవార్డు గ్రహీత స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల ఆందోళనలపై స్పందించారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం దిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయి. వాళ్లేం నేరస్థులు కాదు, అన్నదాతలు. వారితో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నా అని తెలిపారు.

- దేశ రాజధానిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నం
- భద్రతా బలగాలు అప్రమత్తం
- రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు

**రైతులకు కాంగ్రెస్ సంఘీభావం :** రైతులు చేపట్టిన దిల్లీ చలో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. బుధవారం ఆయన దిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే పంటలకు కనీస మద్దతు ధర కు చట్ట బద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

**చర్చలకు రెడీ :** రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అర్జున్ ముండా తెలిపారు. బుధవారం మరోసారి పంజాబ్ నుంచి హరియాణాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చర్చలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని రైతు సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. వారి ఆందోళనల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి అని మంత్రి తెలిపారు.

**ఘర్షణ పడేందుకు రాలేదు: రైతు సంఘాలు :** మరోవైపు దిల్లీ చలో కార్యక్రమంలో పాల్గొనే రైతులపై కొందరు తప్పుడు అభిప్రాయాలను కలగజేస్తున్నారని రైతు సంఘం నాయకుడు సర్వణ్ సింగ్ పంథేర్ తెలిపారు. కేంద్రంతో ఘర్షణ పడేందకు తాము రాలేదన్నారు. ప్రధాని మోదీ పెద్ద మనసుతో ఎమ్ఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆహ్వానంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంగళవారం ఆందోళనలో భాగంగా గాయపడిన రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందన్న ఆయన, రైతులపై దాడిని ఖండించారు. వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

**ఎమ్ఎస్పీని కాంగ్రెస్ తిరస్కరించింది! :** ఈ క్రమంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులపై 2010లో భాజపా సభ్యుడు ప్రకాశ్ జావడేకర్ రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేవీ థామస్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. దానికి సంబంధించిన కాపీ తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులో పంటకు కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం ఎక్కువ ఉండాలని కమిటీ సిఫార్సు చేసినట్లు తెలిపారు. అయితే, దాన్ని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అంగీకరించలేదని వెల్లడించారు. ఎమ్ఎస్పీ, ఉత్పత్తి వ్యయం అనుసంధానం మిగిలిన వాటిపై ప్రతికూల ప్రభావం చూవుతుందని, అందుకే ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. మంగళవారం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎమ్ఎస్పీకి చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

**పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం :** రైతుల నిరసనల నేపథ్యంలో దిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హరియాణా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంట్ బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. రైతులను అడ్డుకునేందుకు కాంక్రీటు దిమ్మెలు, ఇనుప కంచెలు, మేకులు, కంటైనర్ల గోడలతో బహుళ అంచెల్లో బ్యారికేడ్లను పెట్టారు. రహదారుల దిగ్బంధంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక చోట్ల కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచాయి.

**బాష్పవాయువు ప్రయోగం**

మరోవైపు నిరసనకారులపై బాష్పవాయువు ప్రయోగించేందుకు వాడే డ్రోన్లు పంజాబ్ భూభాగంలోకి రావడంపై ఆ రాష్ట్ర అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు పటియాలా డిప్యూటీ కమిషనర్ షౌకత్ అహ్మద్.. అంబాలా డీసీకి లేఖ రాశారు. శంభు సరిహద్దుల్లో డ్రోన్లు తమ భూభాగంలోకి రావొద్దని తేల్చి చెప్పారు. ప్రస్తుతానికైతే డ్రోన్ల కదలికలు ఆగిపోయాయని అహ్మద్ బుధవారం వెల్లడించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని రైతులు ( ) చేపట్టిన దిల్లీ చలో మంగళవారం రణరంగమైన విషయం తెలిసిందే. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. బారికేడ్లను ధ్వంసం చేసుకుని నగరంలోకి ప్రవేశించేందుకు యత్నించిన నిరసనకారులపై పోలీసులు డ్రోన్ సాయంతో బాష్ప వాయువును ప్రయోగించారు. ఇలా టియర్ గ్యాస్ కోసం డ్రోన్లను వాడడం ఇదే తొలిసారి.

# రాజ్యసభకు సోనియా

- రాజస్థాన్ నుంచి నామినేషన్
- రాయబరేలి లోక్‌సభ పోటీ నుంచి తప్పుకుని పెద్దల సభకు



జైపూర్: కాంగ్రెస్ పార్టీ నేత సోనియా గాంధీ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. రాజస్థాన్ నుంచి ఆమె తన నామినేషన్ ఫైల్ చేశారు. నామినేషన్ దాఖలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వద్రా, అశోక్ గెహ్లాట్, గోవింద సింగ్ దోస్తాలు ఉన్నారు. రాయ్బరేలి నుంచి ఎంపీగా ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన సోనియా గాంధీ తొలిసారి రాజ్యసభ పోటీలో నిలుస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించాక 1999లో తొలిసారి సోనియా ఎంపీగా ఎన్నికయ్యారు. రాజస్థాన్లో ఎన్నికలు జరుగనున్న మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకదానిని కాంగ్రెస్ సునాయసంగా కైవసం చేసుకోగలదు. కర్ణాటకలో ఖాళీ అవుతున్న మూడు స్థానాల నుంచి అజయ్ మాకెన్, సయ్యద్ నాసిర్ హుస్సేన్, జి.సి.చంద్రశేఖర్,.. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్ పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర నుంచి రాజ్యసభ అభ్యర్థిగా మిలింద్ దియోరను బరిలో నిలపనున్నట్టు శివసేన బుధవారం ప్రకటించింది. నెల కిందట మిలింద్ దియోర కాంగ్రెస్ను వీడి శివసేన (షిండే)లో చేరిన విషయం తెలిసిందే. బీజేపీ మహారాష్ట్ర నుంచి డాక్టర్ అజిత్ గోప్ఛాడెను రాజ్యసభ అభ్యర్థిగా బరిలో నిలిపింది. ఇక 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనుండగా ఈనెల 15 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు



లఖ్నవూ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి కాంగ్రెస్కు గుడ్బై చెప్పారు. తన ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేసి భాజపా లో చేరారు. ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపారు.
ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ సమక్షంలో కాషాయ కండువా స్వీకరించారు. నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి భాజపాలో చేరాను. లాల్ బహుదూర్ నినాదమైన జై జవాన్, జై కిసాన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కాషాయ పార్టీలో భాగమయ్యా. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశానికి నావంతు కృషి చేస్తా అని విభాకర్ పేర్కొన్నారు.
కొద్దికాలంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కాంగ్రెస్ వీడుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్రా ఇటీవల కాంగ్రెస్కు వీడ్కోలు పలికి ఏక్నాథ్ శిందే శివసేనలో చేరారు. 48 ఏళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్ధిక్ అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ గూటికి చేరారు. మంగళవారం సీనియర్ నాయకుడు అశోక్ చవాన్ కూడా భాజపా తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే.

# క్రిస్టియన్ మైనారిటీలను మోసగించిన జగన్

- క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం
- పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇస్తాం
- బాడంగిలో యువనేత లోకేష్‌తో భేటీ అయిన క్రిస్టియన్ మైనారిటీలు



బొబ్బిలి, సూర్య బ్యూరో ప్రతినిధి : అరకు పార్లమెంట్ పరిధిలోని 32 మండలాల పరిధిలోని పాస్టర్ హెడ్ లు ఆయన్ను కలిసి సమస్యలను విన్నవించారు. జగన్ రెడ్డి పాలనలో క్రిష్టియన్ మైనార్టీలను అన్ని విధాలుగా వంచనకు గురిచేశారని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. బొబ్బిలి నియోజకవర్గం బాడంగి శంఖారావం సభకు ముందు చర్చి ఫాదర్లు, పాస్టర్లు యువనేత లోకేష్ తో భేటీ అయి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మణిపూర్ లో క్రిష్టియన్ మైనార్టీలపై పెద్దఎత్తున దాడులు జరిగితే జగన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. పాస్టర్లు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పాస్టర్లకు తమకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అసెంబ్లీలో తమ వాణి వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్రిష్టియన్ మైనార్టీలకు ప్రత్యేక కార్పోరేషన్, బైబిల్ కాలేజి ఏర్పాటుచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో క్రిష్టియన్లు టీడీపీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో క్రిష్టియన్ మైనార్టీలు సమస్యలను స్వయంగా చూశానని, తెలుగుదేశం పార్టీకి కులం,మతం, ప్రాంతంతో సంబంధం లేదన్నారు. తెలుగువారందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో తమపై దుష్ప్రచారంతో పాటు అనేక ఆరోపణలు చేశారని, వాటిని తిప్పికొట్టలేకపోయామని, చేసిన మంచిని తాము చెప్పుకోలేకపోయామన్నారు. ఇతర మతాలను కించపరిచే విధంగా ఎప్పుడూ వ్యవహరించలేదన్నారు. అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

**సమాజంలో విద్వేషాలు రగల్చిన జగన్**

జగన్ రెడ్డి పాలనలో సమాజంలో విద్వేషాలు పెరిగాయని, ఇది మంచిది కాదని లోకేష్ చెప్పారు. రాజకీయాలు కలుషితమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా విభేదించుకున్నా చంద్రబాబు, వైఎస్ మధ్య సాన్నిహిత్యం ఉండేదన్నారు. జగన్ రెడ్డి వెనుక క్రిష్టియన్ మైనార్టీలు ఉన్నారని తాను నమ్మడం లేదన్నారు. రామతీర్థంలో రాముడి తల తీసివేస్తే చంద్రబాబు స్వయంగా వెళ్లారని, రేవు చర్చి, మసీదులపై దాడులు జరిగినా ఇదే విధంగా తెలుగుదేశం స్పందిస్తుందన్నారు. తెలుగుదేశం పాలనలో క్రిస్మస్ కానుక ఇవ్వడంతో పాటు చర్చిల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని, చర్చి భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడామన్నారు. విజయవాడ బరియల్ గ్రౌండ్ ఆక్రమణకు గురికాకుండా చంద్రబాబు చర్యలు తీసుకోవడాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. క్రిష్టియన్ కాలనీల్లో పెద్దఎత్తున రోడ్లు వేశామన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించడం తన తల్లి తనకు నేర్పిందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మ్యారెజ్ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో పాత విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు.

**క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం**

పాస్టర్లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు క్రిష్టియన్ మైనార్టీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. చర్చిల నిర్మాణాలకు సహకారం అందిస్తామన్నారు. అందరం కలిసికట్టుగా ఉండాలని, ఎక్కడా విద్వేషాలు రెచ్చగొట్టుకోకూడదన్నారు. బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటుతో పాటు ప్రహరీలు నిర్మిస్తామన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాల్లో 25వేల కి.మీల సీసీ రోడ్లు నిర్మించామని, జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చారన్నారు. వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో క్రిష్టియన్ మైనార్టీల జెరూసలేం యాత్రకు సబ్సీడీని పెంచుతామని, పాస్టర్లకు ఇళ్లు కట్టించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. బైబిల్ కాలేజికి సహకరిస్తామని చెప్పారు. తమపై అపోహలు పెట్టుకోవద్దని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తాను 4 దశాబ్దాలు ఉంటానని, ప్రజలకు సేవ చేస్తానని లోకేష్ తెలిపారు.



# మే 13 నుంచి ఈఏపీ సెట్

**ఏపీలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాబోయే విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ సహా ఇతర కోర్సులు అభ్యసించేందుకు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఏపీ ఈఏపీసెట్ ను మే 13 నుంచి 19వరకు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఈసెట్, ఐసెట్, ఎడ్సెట్ సహా మరో ఎనిమిది ప్రవేశ పరీక్షలకు తేదీలను ఖరారు చేసింది.

2024- 25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షల తేదీలు నిర్వహించే యూనివర్సిటీల వివరాలివే

ఏపీ ఈఏపీసెట్ - మే 13 నుంచి 19 వరకు - జేఎన్టీయూ కాకినాడ.
ఈసెట్ - మే 8 - జేఎన్టీయూ, అనంతపురం.
ఐసెట్ - మే 6- శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం
పీజీఈసెట్ - మే 29 నుంచి 31 వరకు - శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి
ఎడ్సెట్ - జూన్ 8 - ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం
లాసెట్ - జూన్ 9 - ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు. పీఈసెట్ - తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ
పీజీసెట్ - జూన్ 3 నుంచి 7 వరకు - ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖ ఏడీసెట్ (ఆర్ట్ అండ్డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ బి ఎఫ్ ఏ/బి డిజైన్) - జూన్ 13 - డా. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ, కడప

# అమరావతిపై జగన్ యూటర్న్

- రాజధానిపై అంతుపట్టని వైఖరి
- నాలుగేళ్ల నుంచి ఒక్క అడుగు కూడా పడనివైనం
- తాజాగా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పొడిగించాలన్న వైవి
- అంతా తూచ్ ... తప్పుగా అర్థం చేసుకున్నారంటూ మంత్రి బొత్స సవరణలు
- రానున్న ఎన్నికల్లో విపక్షాలకు అది ప్రధాన విమర్శనాస్త్రంగా రాజధాని అంశం



అమరావతి: మూడు రాజధానులంటూ అమరావతి అభివృద్ధిని వైసీపీ అటకెక్కించిందన్న విమర్శలున్నాయి. పాలన వికేంద్రీకరణ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి అంటూ తెగ హడావుడి చేసినా.. నాలుగేళ్ల నుంచి ఆ దిశగా ఒక్క అడుగు కూడా పడలేదు. ఆ ఎఫెక్ట్తో ఏపీకి రాజధానే లేకుండా చేసిందనే అప్రతిష్ట మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతుండటంతో.. రాజధానిపై డిఫెన్స్లో పడకుండా ఉండటానికి కేపిటల్పై కొత్త హడావుడి మొదలుపెట్టినట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ ఉమ్మడి రాజధానని కొత్త పల్లవి ఎత్తుకుంది. వైవీ కామెంట్స్పై రెండు రాష్ట్రాల్లో విమర్శలు వెల్తువెత్తడంతో వెంటనే యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఆ క్రమంలో అసలు కేపిటల్ విషయంలో వైసీపీ స్టాండ్ ఏంటో ఎవరికీ అంతుపట్టకుండా తయారైంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏపీ రాజధానిగా అమరావతికి ఆమోదం తెలిపిన జగన్. అధికారంలోకి రాగానే కేపిటల్పై యూటర్న్ తీసుకున్నారు. పరిపాలనా వికేంద్రీకరణను విధానంగా మార్చుకుని.. రాజధానులను మూడు ప్రాంతాల హక్కుగా చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు. 2019 డిసెంబరు 17న అసెంబ్లీ సాక్షిగా ఆంధ్ర ప్రదేశ్కు మూడు రాజధానుల అవసరం ఉందని వ్యాఖ్యానించిన ఆయన. విశాఖ, కర్నూలు కూడా రాజధానులు అవుతాయని ప్రకటించారు.ఏళ్లు గడుస్తున్నా 3 రాజధానుల దిశగా ఒక్క అడుగు కూడా వేయలేకపోయింది ప్రభుత్వం. ఉన్న రాజధాని అమరావతిలో అభివృద్ధిని అటకెక్కించేసింది. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చారని విమర్శలు ఎదుర్కొంటోంది. రానున్న ఎన్నికల్లో విపక్షాలకు అది ప్రధాన విమర్శనాస్త్రంగా మారింది. ఆ క్రమంలో కేపిటల్ విషయంలో డిఫెన్స్లో పడినట్లు కనిపిస్తున్న వైసీపీ. సడన్గా హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటూ కొత్త పల్లవి ఎత్తుకుంది.ఉమ్మడి రాజధానిపై సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి. విశాఖలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ కొంత కాలం ఉమ్మడి రాజధానిగా ఉండాలనేది తమ ఆలోచనని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి, పార్టీ నాయకత్వం దీనిపై చర్చించి ఆలోచిస్తారన్న ఆయన. రాజధానికి కట్టే ఆర్థిక వనరులు లేక.. విశాఖను రాజధానిగా ఏర్పాటు చేస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. విశాఖ రాజధానిగా ఏర్పాటయ్యే వరకు ఉమ్మడి రాజధాని ఉండాలని.. విభజన చట్టం ప్రకారం మరికొంత కాలం హైదరాబాద్ ఉమ్మడిగా వుంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. తాను రాజ్యసభకు ఎన్నికయ్యాక ఆ అంశాన్ని అక్కడ ప్రస్తావిస్తానని ప్రకటించారు.హైదరాబాద్ను ఉమ్మడి రాజధానిగా కొనసాగిస్తే మంచిదన్న వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వెంటనే స్పందించారు. వైవీ అన్న మాటలు.. ఆయన వ్యక్తిగతమన్న మంత్రి.. ఆ మాటలకు పార్టీ నిర్ణయంతో సంబంధం లేదని వ్యాఖ్యానించడం గమనార్హం.ఏపీ రాజధానిగా హైదరాబాద్ను కొనసాగించాలంటూ వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలపై రెండు తెలుగు రాష్ట్రాల్లో రచ్చకు దారితీసాయి. అటు తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వైవీ వ్యాఖ్యలపై మండిపడుతున్నారు. ఇటు ఏపీలో విపక్షాలు వైసీపీపై విరుచుకుపడటం మొదలు పెట్టాయి. దాంతె దిద్దుబాటు చర్యలకు దిగినట్లు కనిపిస్తున్న వైసీపీ తరవున మంత్రి బొత్స సత్యనారాయణ మీడియా ముందుకొచ్చారు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనేది తమ పార్టీ విధానం కాదని.. వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించారని పేర్కొన్నారు. అనుభవం ఉన్న నేత ఎవరైనా ఉమ్మడి రాజధాని వ్యాఖ్యలు చేస్తారా అంటూ ఎదురు ప్రశ్నలు వేశారు. 10 ఏళ్ల తర్వాత హైదరాబాద్ను ఉమ్మడి రాజధాని చేయడం ఎలా సాధ్యమవుతుందని ఎదురు ప్రశ్నిస్తున్నారు.ఒక సారి ఎంపీగా పనిచేసి.. ప్రస్తుతం రాజ్యసభ రేసులో ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఉమ్మడి రాజధాని అంశాన్ని తనకి తానుగా ప్రస్తావించారా? లేకపోతే వ్యూహాత్మకంగా ఆ వాదన తెరపైకి తెచ్చారా? అన్న చర్చ మొదలైంది.

# నవాజ్ అనూహ్య నిర్ణయం


**ప్రధాని అభ్యర్థిగా షెహబాజ్, సీఎంగా కూతురు ఎంపిక**



నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-న్) పార్టీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రధాని అభ్యర్థిగా 72 ఏళ్ల షెహబాజ్ షరీఫ్ను నామినేట్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి మారియం ఔరంగజేబు సామాజిక మధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు. తమ పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ షెహబాజ్ షరీఫ్ను ప్రధాని పదవికి నామినేట్ చేశారని తెలిపారు. నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్ను పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. పీఎంఎల్-న్ ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన పలు రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా నవాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి నిర్ణయాల వల్ల పాకిస్థాన్ సంక్షోభాల నుంచి బయటపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అటు ఫెడరల్ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని తమ పార్టీ సాధించలేకపోవడం వల్ల ప్రధాని రేసు నుంచి తప్పుకుంటున్నట్లు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ-పీపీపీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ తెలిపారు. తమ పార్టీతో కలిసి సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు పీటీఐ పార్టీ నిరాకరించడం వల్ల పీఎంఎల్-న్ వైపు మొగ్గు చూపామని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ సుస్థిరత కోసం తాము నవాజ్ పార్టీకి చెందిన ప్రధాన మంత్రి అభ్యర్థికి మద్దతు పలకాలని నిర్ణయించినట్లు తెలిపారు. భుట్టో పార్టీకి దేశ అధ్యక్ష పదవి, జాతీయ అసెంబ్లీ స్పీకర్, సెనేట్ ఛైర్మన్ సహా కీలక పదవులు కట్టబెట్టే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

## బీజేపీ శాసన సభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్పీగా ప్రకటించిన కిషన్ రెడ్డి
- ఉపనేతలుగా పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి
- శాసన మండలి పక్షనేతగా ఏవీఎన్ రెడ్డి నియామకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆయన పేరును ప్రకటించారు. బీజేఎల్పీ ఉపనేతలుగా పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణా రెడ్డిలను, శాసన మండలి పక్షనేతగా ఏవీఎన్ రెడ్డిలను నియమించారు. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వర్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కామారెడ్డి నుంచి వెంకటరమణారెడ్డి, ఆదిలాబాద్ నుంచి పాయల్ శంకర్ గెలిచారు..అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 8 స్థానాల్లో గెలవగా... అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అత్యధికంగా నాలుగు స్థానాలను దక్కించుకుంది. దీంతో ఆ జిల్లాకు చెందిన మహేశ్వర్ రెడ్డికే బీజేఎల్పీ నేతగా ఎక్కువ అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చాయి. మహేశ్వర్ రెడ్డి 2009లో ప్రజారాజ్యం తరవున పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు.

## రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విభజన చట్టంలోని అంశాలను సాధించడమే తమ పార్టీ విధానమని, రాష్ట్రానికి చట్టపరంగా రావాల్సిన వాటి గురించే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ పదేళ్లపాటు ఉమ్మడి రాజధాని అన్నారు. పదేళ్లు పూర్తయ్యాక రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది. పాలనా రాజధానిగా విశాఖను చేద్దామంటే అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారు అని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల బకాయిలపై మంత్రి స్పందిస్తూ.. గత ప్రభుత్వాలు ఎప్పుడూ బకాయిలు పెట్టలేదా? అని ప్రశ్నించారు. ఉద్యోగులు సమ్మెకు వెళ్లకూడదని తాము కోరుకుంటున్నామన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు.

# ఈశాన్య రాష్ట్రాలపై కమలం కన్ను




## 25 లోక్‌సభ స్థానాలలో పాగాకు కోసం బిజెపి కసరత్తులు

'త్రిపురలో బీజేపీ 2018 ఎన్నికల్లో విజయం సాధించి సంచలనం సృష్టించింది. అది బలం కాదని వాపు లాంటిదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆ వాదన కొంతమేర తప్పని ఆ పార్టీ రుజువు చేసుకోగలిగింది..' తాజాగా జరిగిన శాసనసభల ఎన్నికలలోనూ సత్తా చాటి తన బలాన్ని నిరూపించుకున్న కమలం పార్టీ ఇప్పుడు రానున్న లోక్ సభ ఎన్నికలలో 25 స్థానాలను గెలిచి మరో మారు తమకు తిరుగేలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రామాలయ నిర్మాణ ప్రచారానికి తోడుగా ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి నినాదాన్ని తలకెత్తుకుంది బిజేపి. ఈ ఎన్నికలలో రామాలయం తారక మంత్రం కానుందని, హిందువులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కచ్చితమైన గెలుపును అందుకోబోతున్నమన్న ప్రచారం సాగుతోంది.



### ఈశాన్య రాష్ట్రాలలో పార్టీల వారీగా గెలుపు

| | 2004 | 2009 | 2014 | 2019 |
|---|---|---|---|---|
| బిజెపి | 4 | 4 | 8 | 14 |
| కాంగ్రెస్ | 11 | 13 | 8 | 4 |
| ఇతరులు | 10 | 8 | 9 | 7 |

రాబోయే లోక్‌సభ ఎన్నికలు హెూరాహెూరీగా సాగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులే కొనసాగితే మోదీని ఓడించలేక పోయినా ఏకపక్ష విజయాలను మాత్రం ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకునే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నికల నాటికి కనీసం హంగ్ ఏర్పడే పరిస్థితినైనా సృష్టించగలవని అంటున్నారు. ఆ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే బీజేపీ అయోధ్య రాముడిని వాడుకుంటున్నదని, గుడిపైనే ఓటు ఆశలు పెట్టుకున్నదని విశ్లేషిస్తున్నారు.

బీజేపీ ఏకపక్షంగా ఈసారి అధికారంలోకి వచ్చే అవకాశాలు తక్కువేనని అంటున్నారు. హంగ్ ఏర్పడే అవకాశాలను కొట్టిపారేయలేమని చెబుతున్నారు. రాహుల్ భారత్ న్యాయ్ యాత్ర ప్రభావం చూపితే.. ఆశ్చర్యకరమైన ఫలితాలకూ అవకాశం ఉన్నదని పేర్కొంటున్నారు. ప్రత్యేకించి ఇటీవల ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ నోట సైతం సంకీర్ణ ప్రభుత్వం అనే పదం రావడం కీలక అంశమని ప్రస్తావిస్తున్నారు. బీజేపీ తిరుగులేని విజయం సాధిస్తుందని చెప్పుకోవాల్సిన మోదీ.. 'ప్రజలు, నిపుణులు, ప్రజాభిప్రాయాన్ని మలిచేవాళ్లు, మీడియా మిత్రులు.. అందరూ సంకీర్ణ ప్రభుత్వం వద్దనే కృతనిశ్చయంతో, ఏకాభిప్రాయంతో ఉన్నారు' అని వారందరి తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడటం గెలుపుపై సడలిన ధీమాకు నిదర్శనంగా చెబుతున్నారు.

### ఈశాన్యం. సంస్కృతి వేరు.

ఈశాన్యం. అక్కడి సంస్కృతి వేరు. ఆచార వ్యవహారాలు వేరు. హిందూ సెంటిమెంట్ పెద్దగా పనిచేయదు. అయినా ఆ రాష్ట్రాల్లోనూ కాషాయం రెపరెపలాడింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఈశాన్య ప్రాంతంలో రాజకీయ సెంటిమెంట్లు మారుతున్నాయి. అస్సాంలో, ఉద్యోగ అవకాశాలలో సవాళ్లు ఉన్నప్పటికీ, బిజెపి ప్రభుత్వం ప్రజాదరణ పొందడంతో, అధికార అనుకూల సెంటిమెంట్ ప్రబలంగా ఉంది. దీనికి విరుద్ధంగా, మేఘాలయలో, లీసా వాహ్లాంగ్ వంటి ఓటర్లు కాంగ్రెస్‌కు విధేయులుగా ఉన్నారు, కాంగ్రెస్ ఎంపీలను ఎన్నుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఏదేమైనా, 2009 నుండి ఈశాన్య ప్రాంతంలో బిజెపి ప్రభావం గణనీయంగా పెరిగింది, ఈ ప్రాంతంలో ఎన్‌డిఎ మెజారిటీ సీట్లను సాధించింది. కేవలం మూడు సంవత్సరాలలో, పార్టీ భిన్నమైన ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చింది, తద్వారా కాంగ్రెస్ సంప్రదాయ ఓటు బ్యాంకును చేజిక్కించుకుంది. ఫలితంగా బీజేపీ సొంతంగా నాలుగు రాష్ట్రాలను పాలిస్తోంది–అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్ మరియు త్రిపుర– ఇక్కడ ముఖ్యమంత్రులు అందరూ మాజీ కాంగ్రెస్‌లు. మరో మూడు రాష్ట్రాల్లో–నాగా లాండ్, మేఘాలయ మరియు సిక్కిం– ఎన్‌డిఏ భాగస్వాములు ప్రభుత్వాలకు నాయకత్వం వహిస్తున్నారు

### ఈశాన్య రాష్ట్రాలలో 25 లోక్‌సభ స్థానాలు

- కజిరంగా లోక్‌సభ నియోజకవర్గం
- కరీంగంజ్ లోక్‌సభ నియోజకవర్గం
- కోక్రాఝర్ లోక్‌సభ నియోజకవర్గం
- గౌహతి లోక్‌సభ నియోజకవర్గం
- జోర్హాట్ లోక్‌సభ నియోజకవర్గం
- దర్రాంగ్–ఉదల్గురి లోక్‌సభ నియోజకవర్గం
- దిఫు లోక్‌సభ నియోజకవర్గం
- దిబ్రూగఢ్ లోక్‌సభ నియోజకవర్గం
- ధుబ్రి లోక్‌సభ నియోజకవర్గం
- నౌగాంగ్ లోక్‌సభ నియోజకవర్గం
- బార్పేట లోక్‌సభ నియోజకవర్గం
- లఖింపూర్ లోక్‌సభ నియోజకవర్గం
- సిల్చార్ లోక్‌సభ నియోజకవర్గం
- సోనిత్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం
- అరుణాచల్ తూర్పు లోక్‌సభ నియోజకవర్గం
- అరుణాచల్ పశ్చిమ లోక్‌సభ నియోజకవర్గం
- తురా లోక్‌సభ నియోజకవర్గం
- త్రిపుర తూర్పు లోక్‌సభ నియోజకవర్గం
- త్రిపుర పశ్చిమ లోక్‌సభ నియోజకవర్గం
- నాగాలాండ్ లోక్‌సభ నియోజకవర్గం
- ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గం
- ఔటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గం
- మిజోరం లోక్‌సభ నియోజకవర్గం
- షిల్లాంగ్ లోక్‌సభ నియోజకవర్గం
- సిక్కిం లోక్‌సభ నియోజకవర్గం

### క్రైస్తవులు మెజారిటీ

ఈ పరుగును వివరించడం కొందరికి కష్టంగా అనిపించవచ్చు. అస్సాం మరియు త్రిపుర హిందూ–మెజారిటీ రాష్ట్రాలు, అయితే ఈశాన్య రాష్ట్రాలలో కొంత సాధారణీకరణతో, గిరిజనులు మరియు క్రైస్తవులు మెజారిటీగా ఉన్నారు, వారిలో చాలా మంది గొడ్డు మాంసం తింటున్నారు, బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తోంది. వీరిలో చాలా మంది గిరిజనులు మరియు క్రైస్తవులు ఇంగ్లీష్ మాట్లాడతారు, అయితే బిజెపి హిందీ మరియు హిందుత్వ రుద్దినందుకు దాడి చేయబడింది.

ఈశాన్య (అస్సాం, 2016)లో బిజెపి మొదటి విజయం కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత వచ్చింది. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. సద్భావన ఉండేది. ఇప్పుడు, కొత్త ప్రాజెక్టులు ప్లాన్ చేయబడ్డాయి, పాతవి వేగవంతం చేయబడ్డాయి, మరిన్ని నిధులు విడుదలయ్యాయి. మైదానంలో మార్పు కనిపించింది. కమ్యూనిస్టుల కంచుకోట త్రిపురని ఇదివరకే బద్దలు కొట్టిన బీజేపీ మిగిలిన ఈశాన్య రాష్ట్రాల్లోనూ పట్టు బిగిస్తోంది. అస్సాం, త్రిపుర సాంకేతికంగా హిందూ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు. కాబట్టే బీజేపీకి కలిసొచ్చిందని అనుకోవచ్చు. కానీ క్రిస్టియన్లు, గిరిజనులు ఎక్కువగా ఉండే మేఘాలయ, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీ ఎలా పాగా వేయగలుగుతోందన్నదే రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యంలో పడేస్తున్న విషయం.

2009 వరకు ఈ ప్రాంతంలో అసమాన రాజకీయ శక్తిగా ఉన్న బిజెపి, ఆ సంవత్సరం 4 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగిం ది, 2019లో నాటకీయంగా దాని సంఖ్యను 14కి పెంచుకుంది. దాని మిత్రపక్షాల సీట్లను కూడా లెక్కించినట్లయితే, ఎన్‌డిఏ 25 లో 20 ఎంపీలు, ఈ ప్రాంతంలో బలీయమైన రాజకీయ శక్తిగా నిలిచారు.

### వాజ్‌పేయి హయాంలోనే బీజం

ఈశాన్య రాష్ట్రాల్లో కమలం పార్టీ వికాసం తమ వ్యూహరచన ఫలితమేనని మోడీషా అనుకోవచ్చుగానీ అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలోనే దీనికి బీజం పడింది. అప్పట్లో వాజ్‌పేయి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. బీజేపీపై ఆ రాష్ట్రాల్లో సానుకూలత అప్పటినుంచే మొదలైంది. ఇప్పుడు ప్రధాని మోడీ హయాంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్లెదుట కనిపిస్తున్నాయి. పాత ప్రాజెక్టులను పరుగులు పెట్టించడమే కాకుండా కొత్త ప్రాజెక్టులను ప్రకటిస్తుండటంతో బీజేపీవైపు ఈశాన్య రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులవుతున్నారు.

### ఈశాన్య రాష్ట్రాలకు ఉదారంగా నిధులు

రాజకీయ ప్రయోజనాలకోసమో వేర్పాటువాదం పెరగకుండా చూసేందుకో ఈశాన్య రాష్ట్రాలకు ఉదారంగా నిధులిస్తోంది కేంద్రప్రభుత్వం. గతంలో ఈశాన్యరాష్ట్రాల్లో తీవ్రవాదం ఎక్కువగా ఉండేది. ప్రజల్లో అసంతృప్తితోనే అతివాద సంస్థలు పుట్టుకొస్తున్నాయని గ్రహించిన కేంద్రం అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ఏర్పాటైన నార్త్ ఈస్ట్ డెమొక్రటిక్ అలయెన్స్ ద్వారా స్థానిక నేతలతో సంబంధాలు మెరుగుపరుచకోవడం కూడా కమలం పార్టీకి కలిసొచ్చింది.






# మిస్టర్ బచ్చన్ నుంచి వాలెంటైన్స్ డే స్పెషల్ పోస్టర్



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో చేస్తున్న 'మిస్టర్ బచ్చన్'లో ఇంటెన్స్ క్యారె క్టర్లో కనిపించబో తున్నారు. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సేతో అందమైన లవ్ ట్రాక్ ఉం టుంది. వాలెం టైన్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాం క్షలు తెలువుతూ, మేకర్స్ రవితేజ, భాగ్యశ్రీ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగి లించుకున్నట్లు చూపించే రొమాంటిక్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ మ్యాజి కల్ మాస్ కాంబోలో రూపొందిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటివలే చిత్ర యూనిట్ కారంవూ డిలో షూటింగ్ షెడ్యూల్ను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సంబ ధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 'నామ్ తో సునా హోగా' అనే ట్యాగ్లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందించగా, అయనంక బోస్ డీవోపీగా చేస్తు న్నారు. ఈ చిత్రానికి అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ కాగా, ఎడిటింగ్ ఉజ్వల్ కులకర్ణి.

## భూములిచ్చిన రైతుల సంఘర్షణ, పోరాటమే రాజధాని ఫైల్స్



వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొం దిన చిత్రం 'రాజధాని ఫైల్స్'. శ్రీమతి హిమ బిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడ క్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో, కంఠం నేని రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అఖిలన్, వీణ, వినోద్ కుమార్, వాణీ విశ్వ నాథ్ కీలక పాత్రలు పోషించారు. ఇటివలే విడుదలైన ట్రైలర్ అద్భుతమై స్పందనతో సం చలనం సృష్టించింది. ఈ చిత్రం ఫిబ్రవరి 15న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు భాను విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలని పంచుకు న్నారు. మొదట అమరావతి ఫైల్స్ పేరుతోనే తీశాం. సెన్సార్‌కి వెళ్ళినప్పుడు ఫిక్షనల్ చేస్తేనే సెన్సార్ ఇస్తామని చెప్పారు. వారు చెప్పిన కరెక్షన్స్ చేశాం. టైటిల్ ని రాజధాని ఫైల్స్‌గా మార్చాం. అలాగే ఇందులో వాడిని మ్యాప్స్, పేర్లపై రీవర్క్ చేసి, డబ్బింగ్ లో మార్పులు చేశాం. దిని కారణంగా బడ్జెట్ కూడా అదనంగా ఖర్చుయ్యింది. కరెక్షన్స్ అన్నీ చేసిన తర్వాత సెన్సార్ సర్టిఫికేట్ రావడం జరిగింది. ఇది రాజకీయ చిత్రం కాదు.. ప్రజల చిత్రమని మరోసారి స్పష్టంగా చెబుతున్నాను. ప్రజల ఆవేదనని చూపించే చిత్రమిది. ప్రజలు ఒక ప్రభుత్వాన్ని నమ్మి తమ భూములు ఇచ్చారు. మరో ప్రభుత్వం వచ్చి వారిపై ఆం క్షలు పెట్టి ఇబ్బందులు పెట్టింది. ప్రజలు నమ్మింది ప్రభుత్వాన్ని కాని, పార్టీలని కాదు. ఈ అంశాన్నే సిని మాలో చూపించబోతున్నాం.ఇది పొలిటికల్ కంటెంట్ కాదు. రైతుల పడిన ఇబ్బందులు, మానసిక సంఘర్షణ, వారిని ఇబ్బంది పెట్టె మనుషులు, న్యాయం కోసం రైతులు చేసిన పోరాటం తప్పితే పొలిటికల్ కోణం ఇందులో వుండదు. ఇం దులో సమస్యకి పరిష్కారం కూడా చూపించాం. లేదండీ. ఇది రైతుల కథ. వారి జీవితాల్లోకి వచ్చి ఇబ్బంది పెట్టిన వారి పాత్రలనే తీసుకున్నాం కానీ ఎవరి వ్యక్తిగతాల జోలికి పోలేదు. ట్రైలర్ చూపించిన క్లబ్బు, పాట కూడా నా కథలో ఒక అంశం. దానికి గుడివాడ అనే పదం వాడుకున్నాం. అమరా వతి వెళ్లి బాధిత రైతులతో ఈ సినిమా చిత్రీకరణ చేశాను. నిజమైన సంఘటనల ఆధారంగా సినిమా చేసి నప్పుడు ఆ సంఘటన ఎదుర్కున్న వారే వచ్చి సినిమాలో నటించడం చాలా అరుదు. ఇందులో మాత్రం బాధితులే తమ పాత్రలని పోషించారు. ప్రపంచంలోనే ఇలా ఎక్కడా జరగలేదు. రవిశంకర్ గారు సినిమా చేయలన్నప్పుడు ముందు భయపడ్డాను. అయితే ఒక సామజిక భాద్యతతో నిర్మాత సినిమా తీస్తామని వచ్చి నప్పుడు చేయాలని పించింది. ముందు అమరావతి రైతులని కలిశాను. వారు పడిన ఇబ్బందులు చూస్తే కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఓ అమ్మాయిని పోలీసులు అమానుషంగా కొట్టారు. ఇప్పటికీ ఆ అమ్మాయి లేవలేక పోతుంది. దాదావు రెండు వందల మందికి పైగా రైతులు భూమి కోల్పోయామని గుండె ఆగి చనిపోయారు. ఇంత మానసిక సంఘర్షణ పడిన రైతుల కోసం ఈ సినిమా చేయాలని అను కున్నాను. ఈ ప్రయాణంలో రవిశంకర్‌గారు అద్భుతంగా ప్రోత్సాహించారు.

## ఎమోషనల్ గ్లిమ్స్ తో వచ్చిన రామం రాఘవం



స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పోల వరపు నిర్మాణంలో తెరకెక్కుతున్న ద్విభాష చిత్రం రామం రాఘవం. నటుడు ధనరాజ్ మొదటి సారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా రామం రాఘవం చిత్ర గ్లిమ్స్ ను హీరో ఉస్తాద్ రామ్ పోతినేని తన ట్విట్టర్ ఖాతాలో డిజిటల్ విడుదల చేసి చిత్రం పెద్ద విజయాన్ని అందుకో వాలని ఆకాంక్షించారు.. అలాగే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ మీడియా గ్లిమ్ ను రిలీజ్ చేసిన అనంతరం మాట్లాడుతూ... ధనరాజ్ నటుడిగా బిజీగా ఉన్నా.. ఒక మంచి కథను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో రామం రాఘవం సినిమాను తీశారు. గ్లిమ్ చాలా ఆసక్తికరంగా ఉంది, ఎమోషనల్ జర్నీతో రాబోతున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ప్రేమి కుల రోజును తండ్రి కొడుకుల మధ్య ఉన్న బాండింగ్ ను కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించిన గ్లిమ్స్ విడుదల చెయ్యడం కొత్తగా ఉందని అభిప్రాయ పడ్డారు. ఈ సినిమాలో మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య, పృథ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తు న్నారు. ఈ చిత్రానికి విమానం దర్శకుడు శివ ప్రసాద్ యానాల కథ ను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్.

## డియర్ ఉమ టీజర్



ఓ తెలుగు అమ్మాయి తెరపై హీరోయిన్గా కనిపించ డం.. అందులోనూ నిర్మాతగా వ్యవహరించడం.. దానికి మించి అన్నట్టుగా కథను అందించడం అంటే మామూలు విషయం కాదు. అలా ఇప్పుడు సుమయ రెడ్డి తన బహు ముఖ ప్రజ్ఞతో అందరినీ ఆకట్టుకోను న్నారు. సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద డియర్ ఉమ అనే చిత్రం త్వరలోనే రాబోతోంది. ఇందులో సుమయ రెడ్డి, దియా మూవి ఫేమ్ పృథ్వీ అంబర్ జంటగా నట స్తున్నారు. ఈ మూవీకి సుమయ రెడ్డి నిర్మాతగా.. నగేష్ లైన్ ప్రొడ్యూసర్గా, నితిన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు చూసుకుంటున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ను విడుదల చేశారు. ఇక ఈ టీజర్ చూస్తుంటే ఇదొక ప్రేమ కావ్యంలా అనిపిస్తుంది. ప్రేమ ఇచ్చే సంతోషాన్ని, బాధను ఓ దృశ్యకావ్యంగా మలిచినట్టు అనిపిస్తుంది.

## కాలం రాసిన కథలు టీజర్



ఎస్.ఎం'4 ఫిలింస్ పతాకంపై బేబీ షాన్వీ శ్రీ షాలిని సమర్ప ణలో సాగర్, వికాస్, అభిలాష్, రోహిత్, రవితేజ, హరి, శృతి శంకర్, విహారిక చౌదరి, ఉమ, హాన్విక, పల్లవి ర్షేృ ప్రధాన తారాగణంగా ఎం.ఎన్.వి. సాగర్ స్వీయ రచన, దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కాలం రాసిన కథలు. ఫ్యామిలీ, లవ్, సస్పెన్స్ జోనర్లో తెరకెక్కిన ఈ చిత్రం టీజర్ విడుదల వేడుక ఫిల్మ్ ఛాంబర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీవుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్ టీజర్ను విడుదల చేశారు. అనం తరం శ్రీధర్ మాట్లాడుతూ... మనం ప్రతి ఒక్కరి జీవి తంలోనూ కాలం కొన్ని కథలు రాస్తుంది. మనం ఏదో అవుదామనుకుని కెరీర్ను ప్రారంభిస్తే మరేదో అవుతుం టాము. అంటే కాలం మన జీవితంలో కూడా కొన్ని కథలను రాస్తుంది. దాన్ని బట్టే మన జర్నీ ఉం టుంది. దర్శకుడు సాగర్‌గారు ఇంత మంచి టెటిల్ ఎన్నుకో వడం చాలా సంతోషంగా ఉంది.

## ఫిబ్రవరి16న భామా కలాపం2ని అందరూ ఆదరించండి

ఆహా స్టూడియోస్తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మర్స్ భామా కలాపం 2 నిర్మించారు. ప్రియమణి ప్రధాన పాత్రలో నటిం చిన ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం భామా కలాపం 2 ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించారు. ఈ ఈవెంట్లో ప్రియమణి మాట్లా డుతూ.. భామా కలాపం2లో అన్నీ డబుల్ ఉం టాయి. ఎక్కువ థ్రిల్స్, ట్విస్టుంటాయి. అంతే కాకుండా ఈ సారి



కాస్త డేంజరస్గా కూడా ఉంటుంది. అదేంటో తెలుసుకోవాలంటే సిని మాను చూడాలి. మా దర్శకుడు అభిమన్యుతో రెండో సినిమా చేస్తున్నాను. ఆయన తక్కువగా మాట్లాడతారు.. కానీ పని అద్భు తంగా చేస్తారు. మాటలు కాదు చేతలు మాట్లాడాలనే దానికి ఆయన ఉదాహరణ. శిల్ప, అనుపమ పాత్రలు ఇలానే కంటిన్యూ అవ్వాలి. రెండో పార్టులో కొన్ని పాత్రలను యాడ్ చేశాం. సీరత్ కపూర్ పాత్ర బాగుంటుంది. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. దీపక్ మా అందరినీ బాగా చూపించారు. హౌస్ వైఫ్ అంటే అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తుంది. మహిళ తలుచుకుంటే ఏమైనా సాధించగలదు. ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుం ది. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలి అని అన్నారు.

## ఏప్రిల్5న శశివదనే

పలాస 1978లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్నారు రక్షిత్ అట్లూరి. అలాంటి రక్షిత్ అట్లూరి ప్రస్తుతం పూర్తి ప్రేమ కథా చిత్రంతో రాబోతోన్నారు. రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి హీరోయిన్గా శశివదనే అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రచయిత, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన చేసిన ఈ చిత్రాన్ని అహితేజ బెల్లంకొండ నిర్మిం చారు. ఇది ఫిల్మ్ కంపెనీ, స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. శశి వదనే సినిమాకు సంబంధిం చిన ప్రతీ అప్‌డేట్ అందరినీ ఆకట్టుకుంది. టీజర్‌తో ఈ



చిత్రం ఎలా ఉంటుంది.. మళ్లీ గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపిం చబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రానికి సం బంధించిన విడుదల తేదీని ప్రకటించారు. రిలీజ్ డేట్ను ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ సైతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఏప్రిల్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మనసులో పుట్టే ప్రేమ మచ్చలేనిదైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే అనే డైలాగ్ ఆ పోస్టర్ మీద హైలెట్గా నిలిచింది. ఆ డైలాగ్దతో సినిమా సారాన్ని చెప్పేశారు. శశివదనే స్వచ్ఛమైన గ్రామీణ ప్రేమ కథగా ప్రేక్షకుల ముందుకు. ఏప్రిల్ 5న రానుంది. ఈ చిత్రంలో రంగ స్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి మరియు దీపక్ ప్రిన్స్ కీలక పాత్రలు పోషించారు.

## మైత్రీ మూవీ మేకర్స్ 8 వసంతాలు

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ హై బడ్జెట్లో స్టార్ హీరోల సినిమాలను నిర్మించడంతో పాటు, ఆసక్తికరమైన వినూత్నమైన కాన్సెప్టతో కూడిన చిత్రాలనీ రూపొందిస్తున్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా ఫణీంద్ర నర్సెట్టితో కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అవార్డ్ విన్నింగ్ బ్లాక్ బస్టర్ షార్ట్ ఫిల్మ్ మధురం తీసి, విమర్శకుల ప్రశంసలు అందుకుని, 'మను' సినిమాతో తన ఫీచర్ ఫిల్మ్ దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఫణీంద్ర నర్సెట్టి '8 వసంతాలు' అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతు న్నాడు. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్', ఈ న్యూ ఏజ్ రోమాన్స్ డ్రామా, ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ప్లోర్ చేయనుంది. టైటిల్, టైటిల్ పోస్టర్తో దర్శ కుడు తన వినూత్న కోణాన్ని చూపించాడు. 365 రోజులని అంకె లతో కొలిస్తే ఒక సం వత్సరం అదే అనుభ వాలతో కొలిస్తే, ఒక వసంతం అని పోస్టర్లో ఉంది. టైటిల్ పోస్టర్లో వర్షంలో తడుస్తున్న గులాబీ కనిపి స్తుంది. నవీన్ యెర్నేని, వై రవిశం కర్ నిర్మి స్తున్న ఈ సినిమా టైటిల్, పోస్టర్ ఆసక్తిని రేకెత్తిం చాయి. ఈ చిత్రానికి సంబం ధించిన నటీన టులు, ఇతర సాంకే తిక నిపుణుల వివరా లను తర్వాత వెల్ల డించనున్నారు.



## హరోం హర టైటిల్ ట్రాక్

హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర విడుదలకు సిద్ధమవుతోంది. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్సి (శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర సినిమాస్) బ్యానర్పై సుమంత్ జి



నాయుడు నిర్మించిన ఈ చిత్రం సుధీర్ బాబును మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవ తార్లో ప్రజెంట్ చేస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ అందరినీ ఆకట్టుకుంది. మేక ర్స్ ఇప్పుడు ఫస్ట్ సింగిల్- హరోం హరను విడు దల చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమో షన్లను ప్రారంభించారు. చైతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ ఎనర్జి టిక్ నెంబర్ దైవిక శక్తి అనుభూతి అందిస్తోంది, ఇది ఓ ఫెరోషియస్ హీరో అద్భుత కథ. కళ్యాణ్ చక్రవర్తి త్రివుం'నేని ఈ పాటకు పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు, దీనికి అను ఎరాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్‌తో ఆకట్టుకున్నారు. స్వరకర్త చైతన్ భరద్వాజ్ స్వయంగా ఎడిషనల్ వోకల్స్ అందిం చారు. పాటలో సుధీర్‌బాబు బ్రూటల్‌గా కనిపిం చారు. విజువల్స్ టాప్-నాచ్ గా ఉన్నాయి. ఈ సిని మాలో సుధీర్ బాబుకు జోడిగా నటిస్తున్న మాళ విక శర్మ కూడా ఈ పాటలో కనిపిం చింది.

## టిల్లు స్క్వేర్ ట్రైలర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్బస్టర్ను అందుకున్నాడు. అలాగే ఆ సినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్ను సంపాదిం చుకుంది. టిల్లుగా సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మరిచి పోలేరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృ ఎదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించు కున్నాయి. 'డీజే టిల్లు'లో సిద్ధు పలికిన అట్లుం టది మనతోని వంటి పలు మాటలు.. టిల్లు అభిమా నులతో పాటు సామాన్యులలో కూడా రోజువారీ సం భాషణలుగానూ మారి పోయాయి. 'డీజే టిల్లు' అద్భుత మైన విజయాన్ని సాధిం చడంతో, టిల్లు పాత్రతో మరో సారి వినోదాన్ని పంచాలన్న ఉద్దేశంతో ఈ చిత్రానికి సీక్వెల్ను రూపొందించా లని చిత్ర బృందం నిర్ణ యించుకుంది. అదే 'టిల్లు స్క్వేర్'. ఈ సినిమా ప్రక టన వచ్చినప్పటి నుంచి.. టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఎంత గానో ఆకట్టుకు న్నాయి. 'డీజే టిల్లు' తరహాలోనే వినో దాత్మకంగా, టిల్లు శైలి సంభాషణలతో ఈ చిత్రం సాగ నుంది. ఈ సీక్వెల్ తో మొదటి భాగానికి రెట్టింపు వినోదాన్ని అందిస్తామని చిత్రం బృందం ఎంతో నమ్మకంగా ఉంది.



## వాలంటైన్స్ డే కానుకగా బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె.విజయ్భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపైకె.విజయ్భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో విజయ్భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగమ్మాయి ఈ చిత్రంతో హీరో యిన్గా పరిచయం కాబోతుంది. వాలంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్టుక్ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటి వరకు జరిగిన చిత్రీకరణతో టాకీపార్ట్ పూర్తయిందని, త్వరలోనే పాటల చిత్రీకరణకు విదేశాలకు వెళుతున్నానమని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకమల్, తాన్వి ఆకాంక్ష, సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెలకిషోర్, శివాజీ రాజా, ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలక్రిష్ణ, సూర్య, మధుమణి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

## బంగారు గుడ్డు ఫస్ట్ లుక్

బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు హీరోగా గోపీనాథ్ నారాయణమూర్తి దర్శక త్వంలో న్యూ నార్మల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, పీవీఎస్ గరుడ వేగ లాంటి సూపర్ హిట్ అందించిన జ్యోస్టార్ ఎంటర్ప్రైజెస్ బ్యానర్స్ పై కేఎం ఇలంచెజియన్ ఎం. కోటేశ్వర రాజు తెలు గు, తమిళ ద్విభాష చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హోల్సమ్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'బంగారు గుడ్డు' అనే క్యాచి టైటిల్ పెట్టారు. మంచి భావోద్వేగాలతో కూడిన వినోదంతో రూపొందుతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ వాలంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. వాలంటైన్స్ డే రోజున టైటిల్ లుక్ ని ఎం దుకు విడుదల చేశామో సినిమా చూసి నప్పుడే ప్రేక్షకులకు అర్థమౌతుందని దర్శ కుడు చెప్పారు. సంపూర్ణేష్ బాబు బాబుతో పాటు కామెడీ కాదల్ రోబో శంకర్, సురభి శుక్లా, మొట్టై రాజేందర్, చత్రణాజ్, దువ్వాసి మోహన్, సురేఖా వాణి, లొల్లు సభ మారన్, లొల్లు సభ శేషు, లొల్లు సభా మనోహర్, రాములు ఇతర కీలక పాత్రలు పోషిస్తు న్నారు. అలనాటి హీరోయిన్ కిరణ్, సంగీత దర్శకుడు షమీర్ టాండన్ ట్యూన్ చేసిన అద్భుతమైన డ్యాన్స్ నంబర్‌తో ఇస్తున్నారు. ప్రముఖ గీత రచయిత కబిలన్ కొన్ని చాలా మంచి సాహి త్యాన్ని రాశారు. రాకేందు మౌళి తెలుగులో లిరిక్స్ అందిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.